VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd. No. H/VJ 47

విశాలాంధ్ర

704888

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9–20	9–80
మూడు నెలలు	27–60	29–40
ఆరు నెలలు	55–20	58–80
సంవత్సరం	110–40	117–60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

బంగాళాఖాతంలో వాయుగుండం

మద్రాసు, నవంబరు 10

కడలూరుకు 560 కిలోమీటర్ల దూరంలో ఆగ్నేయ దిశగా బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడింది. మద్రాసు నగరంలో నేడు వరుసగా నాలుగవ రోజున కూడా అప్పుడప్పుడు వర్షం పడుతూనే ఉంది.

రెండు దినాలలో అంధ్రప్రదేశ్‌లోని, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోనూ తమిళనాడు, పుదుచ్చేరిలోనూ విస్తృతంగా వర్షాలు పడే సూచనలున్నాయని వాతావరణ పరిశోధనశాఖ అధికారులు చెప్పడించారు.

సంపుటి 26 సంచిక 196 | విజయవాడ 11—11—76 గురువారం | 8 పేజీలు 30 పైసలు

అన్ని రకాల అస్థిరీకరణలకు కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకం

కలకత్తా పత్రికా సమావేశంలో శ్రీ చండ్ర రాజేశ్వరరావు స్పష్టీకరణ

కలకత్తా, నవంబరు 10

కార్మిక ప్రభుత్వాన్ని, సరికొన్ని ప్రభుత్వాలను అస్థిరీకరణ పాలు చేయడానికి సామ్రాజ్యవాద శక్తులు యత్నిస్తున్నాయని, ఆ కుట్రలను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నిన్న ఇక్కడ పత్రికా సమావేశంలో వెల్లడించారు.

ఈ అస్థిరీకరణ కుతంత్రం గురించి గోలను సృష్టిస్తుందని, ఏ సత్య ప్రమోజనాన్ని సాధించదని శ్రీ రావు అన్నారు.

కలకత్తా దినపత్రికలో వచ్చిన ఒకవార్త ఆయన వ్యక్తిగత తీసుకురాగా పై విధంగా అన్నారు.

రాష్ట్రీ ప్రభుత్వాలను కాని, కేంద్ర ప్రభుత్వాన్ని కాని అస్థిరీకరణలాలు చేయడానికి తాము వ్యతిరేకిస్తామని ఆయన స్పష్టీకరించారు.

అవికారాన్ని సైవసం చేసుకుని ప్రస్తుత పార్లమెంటరీ ప్రజాతంత్ర వ్యవస్థ స్థానే అధ్యక్ష తరహా వ్యవస్థను ఏర్పాటుచేసేందుకు జరుగుతున్న యత్నాలను ఖండిస్తూ పార్లమెంటరీ ప్రజాతంత్ర వ్యవస్థ మాత్రమే మన దేశాన్ని ఐక్యంగా నిలపగలదని తమ పార్టీ భావిస్తున్నదని ఆయన స్పష్టీకరించారు.

వివిధ మౌలాలు, బాషలుగల మన దేశానికి పార్లమెంటరీ వ్యవస్థే అనుకూలంగా వున్నదని స్పష్టీకరిస్తూ, ప్రపంచకరమయిన పై ప్రభుత్వాలను తుస్కరించినందుకు ఆయన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని, ఎ.ఐ.సి.సి.ని అభినందించారు.

మావో మేనల్లుడు యువాన్‌సినెన్ హతం?

టోక్యో, నవంబరు 9

మేధమచియాంగ్‌చింగ్ జరిపిన కుట్రలో పాల్గొన్నాడన్న సందర్భంగా మావో మేనల్లుడు మావో యువాన్‌సిన్ హతమయ్యాడని పెకింగ్ అధిజ్ఞ వర్గాలు తెలిపినట్లు టోక్యో పత్రిక "నిహాన్‌కెయిజై షిండూన్" విలేకరి కథనం.

అయితే ఈ వార్తపై ఎలాంటి ధృవీకరణ లేదు.

చైర్మన్‌హువాకోఫెంగ్‌పై జరిగినకుట్రలో పాల్గొన్నాడన్న తర్వాత యువాన్ సిన్ గురించి ఎలాంటి వార్తలూ లేవు. ఆయన పాప్యాంగ్ సైనిక దళాల అధిపతి. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు. లియూపోచింగ్ రాష్ట్రీ పార్టీ కమిటీ కార్యదర్శి పత్రికాన్ని ముందే కనిపెట్టిన కేంద్ర అధికారులు పంపిన దళాలు ఆయన్ను దాడి చేశాయని షిండూన్ విలేకరి కథనం.

హైదాబాద్‌లో జి. డి. ఆర్. సాంస్కృతిక బృందం ప్రదర్శన

నవంబరు 13, 14 తేదీల్లో

హైదరాబాద్, నవంబర్ 10

జి. డి. ఆర్. సాంస్కృతిక బృందం నవంబర్ 13, 14 తేదీలలో రవీంద్ర భారతిలో సాంస్కృతిక ప్రదర్శన ఇస్తుంది. ఈ బృందంలో 24 మంది సభ్యులు వున్నారు.

రెండు దేశాల మధ్య సాంస్కృతిక కార్యక్రమాల మార్పిడి పథకం క్రింద ఈ ప్రదర్శనలు జరుగుతాయి.

ఈ బృందం పాట, సాంప్రదాయ సంగీతం, జానపద అంతర్జాతీయ గీతాలు పాడుతుంది.

మ్యూజిక్ ప్రదర్శనలు కూడా ఇస్తుంది.

ఈ కార్యక్రమం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ఏర్పాటుచేసింది.

దేశంలో ఆసుపత్రుల వివరాలు

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, నవంబరు 10

భారతదేశంలో మొత్తం లక్ష 48 వేల మంది వైద్యులు, నాలుగు లక్షల మంది నర్సులు ప్రజలకు వైద్య సహాయం అందించటంలో నిమగ్నులై వున్నారు. వైద్యం నిమిత్తం దేశంలో మొత్తం మీద 1810 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు.

ఈ విషయాన్ని నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో భారత కాథలిక్ ఆసుపత్రుల సంఘ కార్యులు వెల్లడించారు.

దేశం మొత్తంపై సైన్యంలో 73 వేల పడకలు వుంటగా అందులో 19 శాతం క్రిస్టియన్ సంఘాల ఆధ్వర్యాన నిర్వహింపబడుతున్నాయని వారు తెలిపారు.

మొత్తం పడకల్లో 75 శాతం ప్రభుత్వ రంగంలోనూ, వాణిజ్య రంగంలో మరో వుండగా, 25 శాతం పవిత్ర సేవా సంస్థల ఆధ్వర్యాన నిర్వహింపబడుతున్నాయన్నారు.

దేశంలో 824 ఆసుపత్రులు, 848 డిస్పెన్సరీలు, 168 ఉప కేంద్రాలు కేథలిక్‌ల ఆధ్వర్యాన నిర్వహింపబడుతున్నాయని, మరో 800 ప్రొజెక్టులు మరమ్మతుల ఆధ్వర్యాన నిర్వహింపబడుతున్నాయని వారు వివరించారు.

ఉత్పాదకత ప్రాతిపదికపై ప్రోత్సాహక ఒప్పందాలు

పారిశ్రామికవేత్తలకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 10

పాతకాలంనాటి "అసంబద్ధమైన" బోనస్ పద్ధతి స్థానే కార్మికులకు ప్రోత్సాహకారిచ్చే "పీస్‌రేటు కార్మిక ఉత్పాదక ఒప్పందాలు" చేసుకోవాలన్నారు.

"బోనస్ ప్రాతిపదిక మార్చి, దాన్ని ఉత్పాదకతకు సంబంధించడానికి సాహసం కావాలి. కార్మికుల్లో చాలా తరగతులవారికి ఇది నవ్యభావన అని మాకు తెలుసు. వారిని చాలు. వారికి రెచ్చగొట్టే మనుషులకు కొదవలేదుకూడా. ఏది ఏమైనప్పటికీ మౌలికంగా అసంబద్ధమైన పరిస్థితిని మార్చకపోతే భవిష్యత్‌లో మరిన్ని ఇబ్బందులు కొని తెచ్చుకుంటాం.

తగిన విధంగా నవ్యచెన్నై, బోడిపై మరింత సామర్థ్యం, సామాజిక పొదుపుపై భవిష్యత్ నిర్మాణం జరుగుతుందని కార్మిక ఉత్పాదక సదస్సును ఆమె ప్రారంభించారు.

షాప్ ఫ్లోర్ స్థాయి లుండి కర్మాగార స్థాయి వరకూ నిర్వహణలో కార్మిక భాగస్వామ్యానికి అత్యంత ప్రాధాన్యత నిస్తున్నానని ఆమె పేర్కొన్నారు.

"అది ఉత్పాదకతకు దోహదమవుతుంది. అది మన ప్రజా స్వామ్యాన్ని పరిపుష్టం చేస్తుందని ఆశిస్తాను" అని చెప్పారు.

అత్యవసర పరిస్థితి విజయాలను సంపూర్ణం చేయాలని సమాజంలోని అన్నితరగతులకూ ప్రధాని పిలుపిచ్చారు.

గత నిర్ణయాల దిద్దుబాటు

పూర్వగతిని సాధించాలంటే సామర్థ్యాన్ని అడ్డుకొంటున్న గత నిర్ణయాలను సరిదిద్దుకోవాలన్నారు.

"కార్మికులలో సాధారణ చేతన ఒప్పందాలు, తాత్కాలిక ఏర్పాట్లు తప్పితే దీర్ఘకాలిక ఉత్పాదక ఒప్పందాలి గురించి మనం ఆలోచించకూడదా" అని ప్రశ్నించారు.

పారిశ్రామిక సాంకేతికరణాలలు, సంస్థల మధ్య సన్నిహిత సమన్వయం, కార్మికులకు శిక్షణ చాల అవసరం.

ప్రజల ఆకాంక్షలు విస్తరిస్తున్నాయి. మిగతా ప్రపంచమంతా మారుతోంది. ఇక అగ్రిక కాష్ఠంలోనో, సాంకేతిక విజ్ఞానం లోనో ఒకనాటి పరిస్థితికోసే సంతృప్తి పడడ మంటే అత్మహననమే అవుతుంది.

నిర్మాణం, యాజమాన్యం మెరుగుచేసే సాంకేతిక అంశాల మీద అటుంటి ఉత్పాదకతలో, నిశ్చయం, మెరుగైన పారిశ్రామిక సంబంధాలు, కార్మికులకు వృత్తినైపుణ్యాభివృద్ధి వంటి మానసిక మానవ అంశాలున్నాయన్నారు. ఈ విషయానికి తగిన ప్రాధాన్యత ఇవ్వబడలేనన్నారు.

"కార్మికుడంటే చలన రహితుడు కాదు. అతనువ్యక్తి. మానవ వనరు పైవారికి ప్రతిస్పందిస్తాడు. నైపుణ్యం అంటే వారు తమ ప్రతిభలో ఉత్తమమైన దాన్ని ఇచ్చేట్లు చేయడం. వారికి భాగస్వామ్యానికి మంచి అవకాశం ఉంటుంది. ఆర్థికాభివృద్ధి మరింత సామాజికార్థిక న్యాయానికి ప్రతికగా ఉండాలి. పరస్పర విశ్వాసం కట్టుబాటు గల వాతావరణంలో ఉత్పాదకతను పెంచే చర్యలు తీసుకోవాలి.

మెరుగుదల కార్యక్రమంలో కార్మికులు భాగస్వాములుకాకపోతేదీర్ఘ కాలికఉత్పాదకత పెరుగదల అసాధ్యమని ఇతర దేశాల అనుభవాలు నిరూపించాయి.

భారత్‌లో ప్రోత్సాహక పద్ధతులను అతి కొద్ది పరిశ్రమలు మాత్రమే అనుసరించాయి.

ప్రధానితో మెక్‌నమారాచర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 10

ప్రపంచ బ్యాంకు అధ్యక్షులు రాబర్ట్ మెక్‌నమారా నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో చర్చించారు. అనంతరం ఆయన గౌరవార్థం విందు ఏర్పాటు చేశారు.

సమగ్రతకూ చర్చ సవాళ్ళన్నిటిని ఎదుర్కొని, పేదరికం, అవమానాల చిరకాల సమస్యలను అధిగమించే ఆర్థిక పాటవం నిర్మించడం.

యీ లక్ష్యంతో రాజ్యాంగం రూపొందించి ప్రజాస్వామికాభద్ర ప్రగతిని ప్రారంభించాం యీ ఇంట లక్ష్యాలకు రాజ్యాంగం భావ ప్రకటన నిచ్చింది. ప్రాథమిక హక్కుల అధ్యాయం ఒక్కటే స్వేచ్ఛకు పెట్టనికోట అనుకోవడం పొరపాటు. ఆదేశిక సూత్రాల అధ్యాయంలోని అంశాలు లేకుండా ప్రాథమిక హక్కులు మాత్రమే చెబితే స్వేచ్ఛ వున్నవారికే మరింత స్వేచ్ఛ ఇచ్చి నట్లవుతుందన్నారు.

శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో సంయుక్త పరిశోధనలు

భారత్, సోవియట్ శాస్త్రవేత్తల పథకాలు

మాస్కో, నవంబరు 10

లేజర్ ఇంజనీరింగ్, సైబర్నిటిక్స్, ఇతర శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో సంయుక్త పరిశోధనలు నిర్వహించటానికి సంబంధించి భారత, సోవియట్ శాస్త్రవేత్తలు పథకాలను రూపొందిస్తున్నారు.

1975 - 80 సంవత్సరాల మధ్య అంతరిక్ష సైన్స్, టెక్నాలజీలలో సహకారానికి సంబంధించిన భారత్ - సోవియట్ కార్యక్రమం క్రింద రెండు దేశాల శాస్త్రవేత్తల మధ్య పరస్పరమైన సహకారం కొనసాగుతున్నది.

గతంలో కుదుర్చుకున్న సంయుక్త సహకార ఒప్పందాలు విజయవంతంగా అమలు పరిచినట్లు శాస్త్రీయ, సాంకేతిక, అంతరిక్ష సంబంధించిన సోవియట్ కమిటీ తెలిపింది.

వ్రస్తుతం రెండు దేశాల శాస్త్రవేత్తల మధ్య పరస్పరమైన సహకారం కొనసాగుతున్నది.

ఒకముఖ్యమంత్రి ఫలితంగా లోక్‌సభ గడువు పొడిగింపు

రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్తా విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 10

ఒకముఖ్యమంత్రి వల్ల లోక్‌సభ గడువు ఆరేళ్ళ పాటు పొడిగించడం జరిగిందని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ భూపేష్ గుప్తా నేడు రాజ్యసభలో విమర్శించారు.

రాజ్యాంగం 44 వ సవరణ బిల్లులోని 17 వ క్లాజుపై జరిగిన చర్చలో పాల్గొంటూ ఆయన పై విధంగా అన్నారు.

గోఖలే సమాధానం

ఈనెల మూడవవారంలో గౌహతిలో జరగబోయే అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశంలో రాజ్యాంగ (44 వ సవరణ) బిల్లు చర్చకు రానున్నది.

తీర్మానం రూపంలో ఉన్న చర్చకు వస్తుందని న్యాయశాఖమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నేడు రాజ్యసభలో చెప్పారు. లోక్‌సభ గడువును ఐదేళ్ళ నుండి ఆరేళ్ళకు పొడిగించే బిల్లులో క్లాజు 17 పై చర్చకు అయన సమాధానమిచ్చారు.

కాంగ్రెస్‌పార్టీ సభ్యుల అభిప్రాయాలు తీసుకోకుండానే ఈ నిర్ణయం చేశారన్న ఆరోపణను ఆయన నిరాకరించారు.

నిజానికి ఈ క్లాజు ఒక్కటేకాక మొత్తం బిల్లు పట్ల పార్టీ సభ్యుల అభిప్రాయాలు గ్రహించిన తర్వాతనే పార్లమెంటు ముందుంచామన్నాడు. గౌహతి సమావేశంలో కూడా ఇది సర్వసంభవమవుతుందన్నారు.

ఈ క్లాజు పట్ల కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా వివరాన్ను మంత్రి ప్రస్తావించారు. లోకసభ గడువు పొడిగింపును భూపేష్ వ్యతిరేకిస్తే తనకు వేచే లేదు. కాని మా పార్టీని గురించి అందోళన చెందడం నాకిష్టంలేదు అన్నారు. మా పార్టీవారి గురించి మీ కంటే మాకే బాగా తెలుసునని భూపేష్‌తో మంత్రి చెప్పారు.

కాంగ్రెసు అంటే మూవపోయిన పార్టీ కాదు. భిన్నాభిప్రాయాలుగల వర్గాలుంటాయి. ముఖ్యమయినదేమంటే, ఒకసారి నిర్ణయం చేసుకొన్న తర్వాత, అందరూ దానికి కట్టుబడి, దాని అమలుకు కృషి చేస్తారని గోఖలే అన్నాడు.

రాజ్యాంగ నిర్ణాయక సభపై చర్చను జాగ్రత్తగా పరిశీలించా నన్నాడు.

లోక సభకు ఐదేళ్ళ గడువే వుండాలన్న విషయాన్ని సమర్థించే ఎలాంటి అంశం మొత్తం చర్చలో కనిపించలేదు. కనుక ఇపుడు గడువును ఆరేళ్ళు పొడిగిస్తే తప్పే మిటి: ఈ గడువును సంబంధించిన అంతరపు లోక్‌సభ, రాజ్యసభలు సమంగా ఎందుకుండ కూడదు అన్నారు.

అంతకుముందు క్లాజు ను "నైతిక, రాజకీయ, ఆచరణాత్మక" ప్రాతిపదికపై భూపేష్ వ్యతిరేకించారు.

ఒక "ఒక్కడి ముఠా వల్ల" లోక్‌సభ గడువు పొడిగించారని విమర్శించారు. కె. ఎన్. థాపర్ (పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ) వి. ఎ. స్వామినాథన్ (ఎ.డి.ఎం.కె.) ఇద్దరూ క్లాజును వ్యతిరేకించారు.

భూపేష్‌గుప్తా తన సవరణను ప్రతిపాదించి ఓటింగ్‌కు పెట్టగా మూజువాణి ఓట్‌తో సభ వీగిపోయింది.

అంతకు ముందు కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వి.డి. బర్మన్ 14 వ క్లాజుకు ప్రవేశ పెట్టిన సవరణను సభ వీగిపోయింది.

ద్వితీయ పర్యాయం పూర్తి

న్యూఢిల్లీ, నవంబరు 10

44 వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వితీయ పఠనం సందర్భంగా బిల్లులోని 59 క్లాజులను రాజ్యసభ నేడు ఆమోదించింది.

అంతకుముందు సభ్యులు ప్రతిపాదించిన సవరణలన్నింటిని ఉపసంహరించుకోవడం లేదా తిరస్కరించడం జరిగింది.

రేపు తృతీయ పఠనాన్ని సభ చేపడుతుంది.

బిల్లులోని 8 క్లాజులపై ఓటింగ్ జరగాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు. ఓటింగ్‌లో ఈ ఎనిమిది క్లాజులు అత్యధిక మెజారిటీతో ఆమోదించబడ్డాయి. మిగతా క్లాజులు ఏక గ్రీవంగా ఆమోదించబడ్డాయి.

నేద్యపు భూములకు నీటి వసతి పెంచడం అవసరం

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ చొక్కారావు ఉద్ఘాటన

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, నవంబరు 10

రాష్ట్రంలో వేద్యం చేయదగే భూమికి నీటి వాడదల వసతి సాధ్యపై మొదటి సంవత్సరంలోనే సాధించగలిగామని ఇందుకు రైతాంగాన్ని ఆయన అభినందించారు.

వాణిజ్య పంటలైన మిరప, పొగాకు ఆముదం, ఉత్పత్తిలో దేశంలోకెల్లా మన రాష్ట్రానిదే అగ్రస్థానం. పంట పుష్కలంగా కూడా దేశంలో మన రాష్ట్రం రెండవ స్థానం ఆక్రమించిందని చెప్పారు.

అఖిల భారతస్థాయిలో మనరాష్ట్రం రైతులు "కృషి పండిట్" ఉద్యాన పండిట్ బిరుదులందుకోవడం గర్వించదగిన విషయమని శ్రీ చొక్కారావు అన్నారు.

ప్రముఖ జర్నలిస్టు మృతి

న్యూఢిల్లీ, నవంబరు 10

ప్రముఖ జర్నలిస్టు రామ్‌లాల్ చాదా నిన్న మృతి చెందారు. ఆయన వయసు 80 సంవత్సరాలు.

ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, నలుగురు కూతుళ్లు ఉన్నారు.



ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవములు. మరియు సహకార వారోత్సవముల సందర్భంగా
ది. 12-11-1976 నుండి 20-11-1976 వరకు
(సెలవు రోజులు మినహా)
అన్ని ఆప్‌కో ఫ్యాబ్రిక్స్ విక్రయ శాలలలో
10% స్పెషల్‌రిబేట్ ఇవ్వబడును
APSHWCSL
ఆప్‌కో ఫ్యాబ్రిక్స్
* సవ్యతకు, నాణ్యతకు, సాజాత్యానికి డిజైన్లకు, ఆకర్షణీయమైన రంగులకు, సరసమైన ధరలకు ప్రఖ్యాతి గాంచినది.
* ఎన్నిరకముల చేనేత వస్త్రములు ఆంధ్రప్రదేశ్ అంతటా, హిందూ దేశమునందు యితర పెద్ద పట్టణాలలోగల మా అన్ని ఆప్‌కో ఫ్యాబ్రిక్స్ వస్త్ర విక్రయశాలలలో లభించును.
* మీకు దగ్గరలోగల ఆప్‌కో ఫ్యాబ్రిక్స్ వస్త్ర విక్రయశాలను దయచేయండి.
ఎస్. భండార్కర్, ఐ.ఎ.ఎస్., స్పెషల్ ఆఫీసరు.
ఆంధ్రప్రదేశ్ స్టేట్ హేండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లి., హైదరాబాద్-29.

భారత-న్యూజిలాండ్ క్రికెట్ టెస్టు

భారత జట్టుచే 228/4 పరుగులు

స్వదేశంలో గవాస్కర్‌చే మొదటిసారి సెంచరీ

భరత్‌రెడ్డి.

ఆటవేళలు: ఉదయం 10–15 గంటల నుండి 12–15, మధ్యాహ్నం 1 గంటనుండి 3 వరకు, తిరిగి 3–20 నుండి 4–50గంటల వరకు.

కౌంపూర్, నవంబరు 10

నేడిక్కడ భారత్-న్యూజిలాండ్ మధ్య ప్రారంభమైన మొదటి క్రికెట్ టెస్టు స్టోట్లో భారత జట్టు టాస్ గెలుచుకొని అత్మ విశ్వాసంతో బ్యాటింగ్ ప్రారంభించి ఆట ముగిసే సమయానికి నాలుగు వికెట్ల నష్టానికి 228 పరుగులు సాధించింది.

గవాస్కర్, గయక్వాడ్ బ్యాటింగ్ ప్రారంభించారు. అందుకి గవాస్కర్ 40, గయక్వాడ్ 25 పరుగులు చేశారు.

టీ విరామసమయం తరువాత గవాస్కర్ 119 పరుగులు సాధించి ఔటయ్యాడు గయక్వాడ్ 42 పరుగులకు ఔటయ్యాడు. మొహిందర్ అమర్‌నాథ్ 45 పరుగులకు, జి. విశ్వనాథ్ 10 పరుగులకు అవుటయ్యారు. ఈ రెండు వికెట్లు కోల్పోకుండా 218 వుండగా పడిపోయాయి. అటుమీదనే సమయానికి బ్రిజేష్ పటేల్ 4 పరుగులతో, మంకడ్ ఆరు పరుగులతో ఆడుతున్నారు.

బాంబేడ్ క్రీడితం దశిగావుండి బంతికి పేస్ బౌలకడం లేదు. అనుభవజ్ఞుడైన 6 అడుగుల, 6 అంగుళాల పొడగరి రివర్స్ కూలింజి నైపుణ్యం బంతిపై అదుపు సంపాదించ లేకపోయారు.

భారత్‌జట్టు: విక్రమ్‌సింగ్ బేడీ (కెప్టెన్), సునీల్ గవాస్కర్, అన్షుమన్ గయక్వాడ్, జి. ఆర్. విశ్వనాథ్, బి. పి. పటేల్, ఎ. వి. మంకడ్, ఎస్. నవన్‌లాల్, మొహిందర్ అమర్‌నాథ్, కిర్మాణి, వెంకట రాఘవన్, చంద్రశేఖర్, 12 వ ఆటగాడు హూవీ, రిజర్వులో చేతన్ చేహన్.

కృష్ణాజిల్లాలో గవర్నరు పర్యటన రద్దు

ఏజయవాడ, నవంబర్ 10

రేపటి నుండి మూడు రోజుల పాటు కృష్ణా జిల్లాలో జరుగ వలసిన రాష్ట్ర గవర్నరు శ్రీ ఆర్. డి. భండారీ పర్యటన రద్దు అయినట్లు తెలుస్తున్నది.

రు. 160 కోట్లతో వచ్చే సంవత్సర విద్యాశాఖ బడ్జెట్: శ్రీ మండలి వెల్లడి

హైదరాబాదు, నవంబరు 10

వచ్చే సంవత్సరం విద్యా శాఖ బడ్జెట్ రు. 160 కోట్లకు చేరుకుంటుందని విద్యా శాఖ మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు చెప్పి డించారు.

ఇంటరనగరాల పాతకాల ప్రాధానోపాధ్యాయుల సమస్యపై ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి పై విషయాన్ని తెలియ చేశారు.

1976-77 ఆర్థిక సంవత్సరంలో విద్యా శాఖ బడ్జెట్ ప్రణాళిక, ప్రణాళికేతర, మొత్తం రు. 140.88 కోట్లు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తానికి మరో రు. 20 కోట్లు అదనంగా పుంటుంది.

వచ్చే సంవత్సరం 10 వ తరగతి పరీక్షలు అయిన తరువాత మీశవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

విద్యార్థులు రాళ్ళు కొట్టడం లాంటి అక్రమ చర్యలకు పాల్పడకుండా గట్టి చర్యలు తీసుకోవడం జరగుతుందని, అంటు వల్ల విద్యార్థుల్లో చదువుకోవాలనే తృష్ణ నెలకు కనిపిస్తుందని ఆయన తెలిపారు.

సాంస్కృతిక శాఖకు ప్రత్యేక డైరెక్టర్

తిరుపతి, నవంబరు 10

రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించేందుకు ప్రత్యేక డైరెక్టర్ పదవిని ఏర్పరచే విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు వెలు తెలియచేశారు.

గత సాయంత్రం ఇక్కడ లాయలీపు యువజన సాంస్కృతికోత్సవాలను ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించటం ద్వారా నైపుణ్యంగల కళాకారులను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, జిల్లా, మండల, పంచాయితీ స్థాయి ఉత్సవాలను ప్రభుత్వం విధులను రేఖాయించిందని ఆయన చెప్పారు.

ఇతర రాష్ట్రాలలోని తెలుగు మాట్లాడే ప్రజల ప్రయోజనార్థం సాంస్కృతిక బృందాలను ఇతర రాష్ట్రాలకు పంపాలని ప్రభుత్వం తలపెట్టిందని కూడా ఆయన తెలిపారు.

విశాలాంధ్ర

1976 నవంబరు 11 గురువారం

సమైక్యరాష్ట్ర ద్విదశాబ్ద్యుత్సవాలు: తెలుగుప్రజల ముందున్న కర్తవ్యం

జాతీయోద్యమ కాలంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల పునర్నిర్మాణమన్న ప్రజాతంత్రి నినాదానికి శ్రీకారం చుట్టింది తెలుగు ప్రజలు. స్వాతంత్ర్యానంతరం ఆ లక్ష్య సాధనకై సముజ్వల త్యాగమయ ఉద్యమాలు నిర్వహించి తొట్టతొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించుకొన్నది తెలుగు జాతి. అనంతరం కొద్దికాలంలోనే దేశ వ్యాప్తంగా భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు మార్గాన్ని సుగమం చేసినవారు తెలుగువారు. ఈ విషయంలో తెలుగుజాతి విశిష్టత గతమెంతో ఘనమైన కీర్తికే పరిమితం కాలేదు.

సమైక్య రాష్ట్ర చరిత్ర ఉత్తరార్ధంలో చెలరేగిన రెండు వేర్పాటువాద ఆందోళనల పెను తుఫానులను మొక్కవోని దీక్షా దక్షతలతో ఎదుర్కొని తమ కలల పంట అయిన విశాలాంధ్రను, విస్తృత స్థాయిన భాషా ప్రయుక్త రాష్ట్రాల విశిష్ట ప్రజాతంత్ర సూత్రాన్ని చివరికంటా పరిరక్షించినవారు తెలుగు జోదులు. ప్రాంతీయ అసమానతల పెనుభూతం సృష్టించిన గృహచ్ఛిద్రాలనాసరా చేసుకొని అసలుకే ఎసరు తలపెట్టిన విచ్ఛిన్నకర, ప్రగతి నిరోధక, ప్రాంతీయ విద్వేష శక్తుల ఆట కట్టించిన తెలుగు ప్రజల సాహసోపేత గాథ- యిటీవలి చేర రాజకీయ చరిత్రలో ప్రతి ప్రజాతంత్రవాదీ సగర్వంగా మననం చేసుకోవలసిన మహాధ్యాయం.

గత రెండు దశాబ్దాలలో రాష్ట్రం వివిధ రంగాల్లో ప్రగతి సాధించిందన్నది నిస్సందేహం. అయితే యింకా అనేక విషయాల్లో సాధించవలసినది చాలా వుందనేది కూడా నిర్వివాదాంశమే. 1966 నుండి దాదాపు స్తంభించిపోయిన అభివృద్ధి యిటివల కొలది సంవత్సరాలుగా మెరుగయింది. ఆంతరంగికంగా వనర్ల విషయంలో వీర్యపడిన సానుకూల పరిస్థితులు, రాష్ట్రి సమగ్రాభివృద్ధి ప్రయోజనాల్నకై కేంద్రం ప్రకటించిన ఆరంశాల పథకం క్రింద లభించిన అదనపు సహాయం, యితరత్రా నిధుల సేకరణలో జయప్రదమైన కృషి- వెరసి మొత్తంగా ప్రణాళికా పెట్టుబడులు గణనీయంగా పెరగడానికి దోహదంచేశాయి. దీని వలన ఎన్నడో ప్రారంభించి నిధుల కొరతవల్ల పనులు నిలిచిపోయిన భారీ, మధ్యతరహా యిరిగేషన్ పథకాలు, విద్యుత్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు, వాటితోబాటు కొత్తవి చేపట్టడానికి అవకాశం కలిగింది. ఇదే కాలంలో కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపుపై దీర్ఘకాలంగా నానుతోన్న అంతర్రాష్ట్రీయ వివాదాలు పరిష్కారం కావడంతో ప్రకృతి వర ప్రసాదాలైన ఈ జీవ నదుల జలాలను రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సద్వినియోగం చేసుకొనే సౌలభ్యం ఏర్పడింది.

రాష్ట్ర ఆర్థికాభివృద్ధి విషయంలో ఈ సానుకూలాంశాలున్నప్పటికీ యింకా అనేక రంగాల్లో ప్రత్యేకించి పారిశ్రామిక రాభివృద్ధికి సంబంధించి అభివృద్ధి చెందిన యితర రాష్ట్రాలతో పోల్చిచూపదగు మనరాష్ట్రం వెనుకబడివుంది. అభివృద్ధి లక్ష్యాల సాధనతో బాటు ఆ సాధించిన ప్రగతి అన్ని ప్రాంతాలకు సమతూకంగా చెందేందుకు, ప్రాంతీయ అసమానతల నిర్మూలనకు దోహదం చేసేదిగా వుండాలి. అప్పుడే సమైక్య రాష్ట్రి పురోగతికి సుస్థిరమైన, దృఢమైన ప్రాతిపదిక ఏర్పడుతుంది. ఈ కీలకాంశం యిటీపలి సంవత్సరాల్లో మున్నెన్నడూ లేనంతగా పరిగణనలోకి వచ్చిందన్నది వాస్తవమే అయినా యింకా చేయవలసిందెంతో వుందన్న విషయం గమనంలో పెట్టుకోవడం అవసరం.

ఈ పరిస్థితుల్లో రాష్ట్రి ప్రగతికున్న ఏకైక మార్గం సర్వతో ముఖాభివృద్ధికీకరణ. కేంద్ర రంగంలో పరిశ్రమలు అధికంగా కేంద్రీకరించబడ్డాయి జరిగే కృషికి తోడు యిత్రత్రా ఏర్పాటైన అన్ని మాధ్యమాల ద్వారా సంఘటిత కార్యక్రమం చేపట్టవలసిన అవసరం. ఈ జరిగే కృషి ఫలితాలు ఏవో కొన్ని కేంద్రాలకు, ప్రాంతాలకు పరిమితం కాకుండా రాష్ట్రమంతటా విస్తరించే ఏర్పాట్లు చూపించడం అనవసరం. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ, శ్రీకాకుళం, విశాఖ, తెలంగాణా జిల్లాల సర్వతోముఖాభివృద్ధికి అత్యవసర ప్రాధాన్యక్రమంపై సమగ్ర, సమన్వయపూర్వక కార్యక్రమాలు అమలు జరగాలి. అభ్యన్నతమైన సకల సహజ వనర్లను వినియోగంలోకి తెచ్చి ఈ ప్రాంతాల వెనుకబాటుతనాన్ని పోగొట్టే నిర్దిష్టకృషి జరగాలి.

భూస్వామ్య అవశేషాలను నిర్ద్వేషంగా తుడిచిపెట్టి ప్రజాతంత్ర ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి దోహదంచేసే విధంగా సమగ్రమైన భూసంస్కరణలను అమలు జరిపి వ్యవసాయ రంగాన్ని పునర్వ్యవస్థీకరించాలి. పరిపాలనా రంగంలోనూ, విద్యా విషయాలోనూ అన్ని స్థాయిల్లో అధికారభాషగా తెలుగుకు సముచిత స్థానం కల్పించేందుకవసరమైన చర్యలన్నీ తీసుకోవాలి. రాష్ట్రావతరణ ద్విదశాబ్ద్యుత్సవాలు జరుగుతున్న ఈ సందర్భంగా సమైక్య రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని కాంక్షించే ప్రగతిశీలురూ, ప్రజాతంత్రవాదులూ ఈ కర్తవ్యాల నిర్వహణలో సమస్వయ కృషికి పురోరంకితం అవ్వాలని ఆశిస్తున్నాం.

సాయుధ పోరాటమే దక్షిణాఫ్రికా మార్గం

ఐ. రా. స జనరల్ అసెంబ్లీ స్పష్టీకరణ

బ్రాస, నవంబర్ 9

దక్షిణాఫ్రికా పీడిత ప్రజలకు సాయుధ పోరాటమే న్యాయమైన ఆయుధమని బ్రాస జనరల్ అసెంబ్లీ నిన్న ప్రత్యేక్షంగా, ప్రత్యక్షంగా ప్రకటించింది.

రెండు వారాల సుదీర్ఘ చర్చ అనంతరం సభాగ్ర దశాసూత్ర పతకంలో భాగంగా పై పిలుపు నిచ్చింది. జాతి వివక్షను అంతం చేసి, దక్షిణాఫ్రికాను దౌత్య, ఆర్థిక రంగాల్లో ఒంటరి చేసేందుకు ఇది ఉద్దేశించబడింది.

జాతి విద్వేషంపై బ్రాస తీర్మానాలను ప్రిటోరియా ప్రభుత్వం పదే పదే ఉల్లంఘించడం, పాశవిక ధ్వంసకాండకు ప్రోత్సహించడమే తెలియవచ్చిన ప్రపంచ సమాజం ఇక ఉపేక్షించడం లేదని వారు చెప్పారు.

"ఏది ఏమైనా ఆ గ్రహంపై జీవరాశి వున్నంతవరకు ఈ సమస్య వుంటూనే వుంటుంది" అని వారన్నారు.

పీపుల్స్ డెలీ మొదటి పేజీలో హువా ఫోటో

పెకింగ్, నవంబర్ 10

మావో అనంతరం అధికారంలోకివచ్చిన చైర్మన్ హువా వ్యక్తిపూజకు నన్నాహాలు ప్రారంభమైనట్లు పీపుల్స్ డెలీ పత్రిక మొదటి పేజీలో ఆయనఫోటో ప్రచురించడం వల్ల బోధ పడుతున్నదని ఎ. ఎఫ్. పి. వార్తాసంస్థ కథనం.

ఫోటోతోపాటు ఒక వ్యాసం ప్రచురించబడింది.

తన అనంతరం అధికారంలో నిలిచిపోవడానికి "దుష్ట చతుష్టయమైన, మావో భార్య చియాంగ్‌చింగ్ మరి యితర ముగ్గురు తీవ్రవాదుల అపేక్షనానికి భిన్నంగా హువాను మావో "శిక్షణ యిచ్చి ఎన్నిక" చేశారని వ్యాసంలో పునరుద్ఘాటించబడింది.

దుష్టచతుష్టయాన్ని తుది ముట్టించాల్సిందిగా మావో తన మరణానికి ముందు హువాకో ఫెంగ్‌కు చెప్పారని వ్యాసకర్త వివరించారు.

ఈ సందర్భంగా మావో హన్ వంశ నిర్మాత, చక్రవర్తి లియుపాంగ్ కథ చెప్పారనీ వ్యాసకర్త పేర్కొన్నాడు. చక్రవర్తి భార్య ఎన్నో కుట్రలు పన్ని జాతికి ద్రోహంచేసి అధికారం హస్తగతం చేసుకోవడానికి పన్నిన పన్నాగాలను తనదాకావకు ముందు చక్రవర్తికి తెలిసి పచ్చందని మావో హువాకు చెప్పారని వ్యాసకర్త కథనం.

రొడీషియా సమస్య త్వరలో పరిష్కారం

అమెరికా సహాయమంత్రి ఆశాభావం

వాషింగ్టన్, నవంబరు 10

రొడీషియాకు స్వాతంత్ర్య ప్రకటన తేదీకి సంబంధించిన వివాదం వరిష్కారం కాగలదన్న ఆశాభావంతో అమెరికా సహాయ మంత్రి విలియం స్కఫుర్ జెనీవా మహాసభ నుండి మొన్న యిక్కడికి తిరిగి వచ్చారు.

టాంజానియా అధ్యక్షుడు జూలియస్ నైరేరే, జాంబియా అధ్యక్షుడు కెన్నెత్ కౌండాలతో గత వారాంతంలో సమావేశమైన నైజీరియాలో అమెరికా మాజీ రాయబారి జాన్ కాన్‌హార్ట్‌కూడా ఆయనవెంట వున్నారు.

రొడీషియా స్వాతంత్ర్య ప్రకటన తేదీకి సంబంధించిన వివాదాన్ని పరిష్కరించి, యితర సమస్యలను పెళ్ళకం పాద్యమేనని తాను భావిస్తున్నట్లు స్కఫుర్ పత్రికలవారికి తెలిపారు.

ఈ వివాదానికి సంబంధించి మధ్యవర్తిత్వం నెరపడానికి జెనీవాను కిసింగర్ రాపడం అవసరమని మీరు నిపారు చేస్తారా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రస్తుతం దానిని గురించి చెప్పడం తొందరపాటే అవుతుందని, కాగ దానిని తామెప్పుడూ కొట్టివేయలేదని ఆయన చెప్పారు.

పాయుధ దళాల అధికార్లు, సిబ్బంది తొలగింపు

ఫిలిప్పైన్స్‌లో

మనీలా, నవంబరు 10

ఫిలిప్పైన్స్ సాయుధ దళాలనుండి 19 మంది అధికారులను, 3 8 మంది సిబ్బందిని తొలగిస్తూ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ మొన్న ఉత్తర్వులు జారీ చేశారు.

అసభ్యంగా ప్రవర్తించినందుకు గాను వీరిపై ఈ చర్య తీసుకున్నట్లు అధికార ప్రకటనలో తెలియజేయబడింది.

మరో 2 వేల మంది ప్రభుత్వ, స్థానిక అధికారులపైకూడా వివిధ ఆరోపణలపై విచారణలు ప్రభుత్వం విచారణ జరుపుతున్నదని కూడా ఆ ప్రకటన తెలిపింది.

బ్రిటన్‌లో ముడిపదార్థాల ధరల పెరుగుదల

లండన్, నవంబరు 10

స్టెర్లింగ్ పటిష్ట పరిస్థితిపైనా నిన్న ముడిపదార్థాలధరలు మరింతపెరిగిపోకుండా ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించింది.

గత రాత్రి పార్లమెంటులో కొన్ని బిల్లులను ఆమోదించడంద్వారా పార్లమెంటరీ ఎన్నికల ప్రచారాంశంనుండి లేబర్ ప్రభుత్వం బయటపడింది.

ఈ బిల్లులలో ప్రిటర్ సమ్మె ద్వారా నష్టాలు పడ్డ యాజమాన్యాలకు నష్టపరిహారం చెల్లించే బిల్లు కూడా వుంది.

అంతుచిక్కని అంగారకుని ప్రయాణం

వాషింగ్టన్, నవంబరు 10

గత అయిదు మాసాలుగా నిరాటంకంగా అంగారకగ్రహంపై ఫోటోలు పంపుతున్నప్పటికీ అంగారకగ్రహంపై ఫోటోలు తీయడానికి పంపుతున్న వ్యోమనౌకతో సంబంధాలు తెగిపోయాయి.

అంగారకగ్రహంపై ఏకకాలంలో రెండు ప్రయోగాలు సాగుతున్నట్లు మాత్రం తెలుస్తున్నదని, అయితే అవి ఫోటోలకు సంబంధించినవా, ఇతరమైనవా అన్నది తెలియరావడం లేదని వారు చెప్పారు.

"ఏది ఏమైనా ఆ గ్రహంపై జీవరాశి వున్నదని ఖచ్చితంగా చెప్పలేం. అయితే అదే సమయంలో అక్కడ జీవరాశి లేదని కూడా చెప్పలేం" అని వారన్నారు.

కాంగ్రెస్ వాదులకు శ్రీ ముసలయ్య హెచ్చరిక

కాకినాడ, నవంబర్ 10

పరోక్షంగా పార్టీ విధానాలకు వ్యతిరేకంగా పనిచేసే కాంగ్రెసు వాదుల పర్యటనను సహించేది లేదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ టి ముసలయ్య హెచ్చరించారు. విన్న ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన పై విధంగా హెచ్చరించారు.

ప్రగతిశీల విధానాల అమలులో విశ్వాసం లేని సభ్యులు కాంగ్రెసు మంచి అయిదుకు పోవడం మంచిదని ఆయన అన్నారు.

వచ్చేనెల మూడు కమిటీ సమావేశాలకు హాజరుకాని సభ్యులు సభ్యత్వం కోల్పోతారని ఆయన హెచ్చరించారు.

ఐరాసలో సోవియట్ సూచనకు ఆమోదం

బ్రాస, నవంబరు 10

అంతర్జాతీయ సంబంధాలలో బలప్రయోగాన్ని నిరసించే ఒప్పందం జరగాలని సోవియట్ చేసిన కొత్త ప్రతిపాదనను బ్రాస జనరల్ అసెంబ్లీ ఆమోదించింది.

సోమవారం సోవియట్ సమర్పించిన ముసాయిదా తీర్మానాన్ని 88 దేశాలు అంగీకరించాయి.

అమెరికా-వియత్నాం చర్చలు

పారిస్‌లో శుక్రవారం ప్రారంభం కాగలవని వెల్లడి

వాషింగ్టన్, నవంబర్ 10

పారిస్‌లో శుక్రవారం అమెరికా, వియత్నాం ప్రాథమిక చర్చలు ప్రారంభమౌతాయని వాషింగ్టన్‌లో అధికార్లు నిన్న తెలిపారు.

నాలుగేళ్ళ క్రితం పారిస్ శాంతి ఒప్పందం జరిగిన తర్వాతరెండుదేశాలమధ్యచర్చలు జరగడం ఇదే ప్రథమం కాగలదు.

అమెరికా తెచ్చిన యుద్ధంవల్ల నాశనమయిన తమ దేశ పునర్నిర్మాణానికి అమెరికా సహాయాన్ని సంపాదించడం చర్చలలో వియత్నాం ప్రధాన లక్ష్యం. ఇలాంటి సహాయం చేయగలమని 1973 పారిస్ శాంతి ఒప్పందంలో అమెరికా హామీ ఇచ్చింది కూడా. అయితే 18 నెలల క్రితం దక్షిణ వియత్నాంపై దాడి జరిపినందున సహాయం పొందే అర్హతను వియత్నాం కోల్పోయిందని అధ్యక్షుడు ఫోర్డు వాదించాడు.

బ్రాసలో వియత్నాం సభ్యత్వ పరిశీలన

బ్రాసలో గతనెల అమెరికా వీటోకు గురయిన వియత్నాం సభ్యత్వ పరిశీలనను భద్రతా సంఘం మళ్ళీ పరిశీలించనున్నది. అమెరికాకెందవసారిటో చేపేనూవన కూడా వుంది.

ఈ అంశంపై తమ వైఖరిలో మార్పు లేదని అమెరికా ప్రతినిధి చెప్పారు. భద్రతా సంఘంలో ఒక్క అమెరికా తప్ప అన్ని దేశాలూ వియత్నాం సభ్యత్వానికి అనుకూలంగా వున్నాయి.

ఇండోచైనా యుద్ధంలో తాడతెలియని అమెరికన్‌ల జాబితా తెలిపాలంటూ సభ్యత్వాన్ని అధ్యక్షుడు ఫోర్డ్ వ్యతిరేకించాడు.

అమెరికా తో వాణిజ్య సంబంధాలు

శ్రీ కేవల్‌సింగ్ విజ్ఞప్తి

న్యూయార్క్, నవంబరు 10

అమెరికాలో నూతన ప్రభుత్వం అధికారం స్వీకరించిన అనంతరం వాణిజ్య తదితర సంబంధాలు పటిష్టంచేయడానికి ఇక్కడ భారత ప్రభుత్వ యాజమాన్యాన గల సంస్థల ప్రతినిధులు కృషి చేయాలని భారత రాయబారి శ్రీ కేవర్‌సింగ్ కోరారు.

"కొన్నిఅంశాలలోనూతనప్రభుత్వం,పాత ప్రభుత్వకంటే మిన్నగా ఉంటుంది. దీనితో మంచి అవగాహన ఏర్పడేటట్లు చూడాలి."

గత నెల ఇక్కడ రాయబారిగా నియమించబడిన కేవర్‌సింగ్ ప్రస్తుతం ఇక్కడ వర్యటిస్తున్నారు.

అత్యవసర పరిస్థితి అనంతరం భారత్ పూర్వపుస్థితిని పొందినదని అమెరికా ప్రజలకు తెలిపానన్నాడు. ఒకనాడు భారత్‌పట్ల అమెరికా పత్రికలు ద్వేషభావంతో ఉన్నప్పటికీ ఇపుడు కొన్నితప్ప చాలావరకు మారుతున్నాయన్నారు.

అమెరికా తో వాణిజ్య సంబంధాలు

శ్రీ కేవల్‌సింగ్ విజ్ఞప్తి

న్యూయార్క్, నవంబరు 10

అమెరికాలో నూతన ప్రభుత్వం అధికారం స్వీకరించిన అనంతరం వాణిజ్య తదితర సంబంధాలు పటిష్టంచేయడానికి ఇక్కడ భారత ప్రభుత్వ యాజమాన్యాన గల సంస్థల ప్రతినిధులు కృషి చేయాలని భారత రాయబారి శ్రీ కేవర్‌సింగ్ కోరారు.

"కొన్నిఅంశాలలోనూతనప్రభుత్వం,పాత ప్రభుత్వకంటే మిన్నగా ఉంటుంది. దీనితో మంచి అవగాహన ఏర్పడేటట్లు చూడాలి."

గత నెల ఇక్కడ రాయబారిగా నియమించబడిన కేవర్‌సింగ్ ప్రస్తుతం ఇక్కడ వర్యటిస్తున్నారు.

అత్యవసర పరిస్థితి అనంతరం భారత్ పూర్వపుస్థితిని పొందినదని అమెరికా ప్రజలకు తెలిపానన్నాడు. ఒకనాడు భారత్‌పట్ల అమెరికా పత్రికలు ద్వేషభావంతో ఉన్నప్పటికీ ఇపుడు కొన్నితప్ప చాలావరకు మారుతున్నాయన్నారు.

హల్దియాడాక్ ప్రాజెక్టు పూర్తి

హల్దియా, నవంబరు 10

1968లో ప్రారంభమైన హల్దియాడాక్ ప్రాజెక్టు పనులు డిసెంబరు 31 నాటికి పూర్తవుతుందని 1977 ఫిబ్రవరి నుంచి అక్కడ మామూలు కార్యక్రమాలు ప్రారంభమవుతాయని కలకత్తా పోర్టుట్రస్టు చైర్మన్ నిన్న ఇక్కడ తెలిపారు.

వచ్చే జనవరిలో నౌకలు లోడింగ్ అన్‌లోడింగ్ కార్యక్రమాలు ప్రయోగ ప్రాతిపదికపై జరుగుతాయని ఆయన తెలిపారు.

కేరళలో ఫ్యూడల్ తరహా భూయాజమాన్యానికిస్పష్టి

ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ వెల్లడి

తిరువనంతపురం, నవంబర్ 10

ఫ్యూడల్ తరహా భూయాజమాన్య వ్యవస్థ కేరళలో పూర్తిగా నిర్మూలించబడ్డట్లు ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ తెలియచేశాడు.

ఉన్నత్తి ప్రకటనలో పెట్టుబడులు పెట్టడంలేక కష్టించి పనిచేయడం ద్వారా పొట్టనింపుకోవడానికి భూమిలేని వ్యవసాయ కార్మికులపై ఆధారపడిన గృహస్థుల భూవ్యామ్యవస్థగాన్ని పూర్తిగానిర్మూలించడం జరిగిందని అయన తెలిపారు.

ఇది విజయం పెద్ద సామాజిక విప్లవమే. ఆర్థిక రంగంలో దీర్ఘకాలిక ప్రభావాన్ని ఇది కలిగిస్తుంది అని, రాష్ట్రి రెవిన్యూ శాఖ ఆధ్వర్యాన వెలువడే "ఆరణి" మాస పత్రిక ప్రత్యేక సంచికలో ప్రచురిస్తున్న వ్యాసంలో అయన స్పష్టంగా పేర్కొన్నారు.

రాష్ట్రంలో భూసంస్కరణల అమలు దాదాపుపూర్తి కావస్తున్నదని ఆయన తెలిపారు.

ఇళ్ళ స్థలాల ఆక్రమణదారులకు యాజమాన్య హక్కులను కల్పించడంతో పాటుగా, కౌలుదార్లు సాగుచేస్తున్న భూములపై వారికి యాజమాన్య హక్కు కల్పించడం ద్వారా "దున్నే వానిదే భూమి" అనే వినాదాన్ని అమలు పరచడం, మిగులు భూములను భూములు లేని వారికి పంపిణీ చేయడం కేరళ భూసంస్కరణలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలని చెప్పారు.

1970 లో భూ సంస్కరణల అమలు ప్రారంభమైన నాడు, గ్రామ హోదా భూస్వామ్య విధానం రద్దుపరిచిన 21 లక్షల మంది సాగుచేస్తున్న కౌలుదార్లకు ప్రయోజనం కలుగుతుందని అంచనా వేయబడింది. అయితే తాజా అంచనాల ప్రకారం భూమ్య హక్కులు కొనుగోలుకు సంబంధించి సాగుచేస్తున్న కౌలుదార్ల సుండి 30.48 లక్షల దరఖాస్తులు ఇచ్చాయి. ఇందులో 29.9 లక్షల దరఖాస్తులను పరిష్కరించడం జరిగింది. మిగిలిన దరఖాస్తులను వచ్చే 6మాసాలలో పరిష్కరించడం జరుగుతుంది అని శ్రీ అచ్యుతమీనన్ తెలియజేశారు.

పత్రికా రచనలో సామాజిక బాధ్యత

దుర్గ్, నవంబర్ 10

సామాజిక బాధ్యతగల పత్రికా రచన క్రమానుగతంగా వృద్ధి చెందేందుకు మార్గం సుగమం చేయగలమని ప్రచారశాఖ స్టేట్ మంత్రి శ్రీ భక్లా అన్నాడు.

మారుతున్న సామాజిక స్థితి, జర్నలిస్టు వాత్రను సమూలంగా మార్చి మరింత ప్రయోజనకరం చేసిందన్నాడు.

దుర్గ్ ఖిలాఫ్ ప్రెస్ క్లబ్ యిచ్చిన విందులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విధానాల అమలులోవ్యతిరేకతకు నిదుర పోకుండా ప్రచురించబడటం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్న పాత్ర పుంది. ఇలాచేయడంలో వారు స్వతంత్రంగా, ఎలాంటి ఒత్తిడులు, ఆకర్షణలకు లొంగకుండా సొంత నియమ నిబంధనలకు వారికి కట్టుబడి ఉండాలన్నారు.

హేతుబద్ధమయిన వార్తా సేకరణ, వాస్తవాలు, సమీకరణలపై భాధ్యతాయుతమైన వ్యాఖ్యానాలకు పత్రికలు ప్రచురించాయని శ్రీమతి శతపథి తెలిపారు.

ఒరిస్సానాయకులపై ఆరోపణలు

శ్రీమతి శతపథి ఖండన

భువనేశ్వరం, నవంబరు 9

ఒరిస్సాలో అగ్రనాయకులు దనికులై పోతున్నారు. అయితే రాష్ట్రం పేద రవు తున్నది" అనే శీర్షిక క్రింద కొన్ని కలకత్తా పత్రికలు ప్రచురించిన "అస్పష్టమైన, నిరాధారమైన, రాజకీయ దురుద్దేశ్యంతో" కూడుకున్న ఆరోపణలను ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందిని శతపథి ఖండించారు.

స్వయం సెన్సార్ షిప్ నిబంధనలు అమలులో వుండగా దృఢీకరించబడని ఈ వార్త ప్రచురించబడటం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదని అమె అన్నారు.

ఒరిస్సాలో కొన్ని తీవ్రమైన అవకతవకలను, అవినీతి చర్యలను గురించి కొందరు ఒరిస్సా పార్లమెంటు సభ్యులు కేంద్ర అధికారుల దృష్టికి తెచ్చినట్లు కలకత్తా పత్రికలు ప్రచురించాయని శ్రీమతి శతపథి తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాలకు ఆహార నిల్వల వినియోగం

– జమ్మూ-కాశ్మీర్ గవర్నర్ శ్రీ రుపా సూచన

న్యూఢిల్లీ, నవంబరు 10

దేశంలోని ఆహార ధాన్యాల నిల్వలను ఉపయోగించి, వెనుకబడిన ప్రాంతాలలో వైనార్ ఇరిగేషన్, రోడ్ల నిర్మాణం, తడికర ప్రాజెక్టులకు సంబంధించి పెద్ద ఎత్తున ప్రభుత్వ పనులు, కార్యక్రమాన్ని ప్రారంభించి వలసిందిగా జమ్మూ కాశ్మీర్ గవర్నర్ ఎల్. కె. రూ నిన్న శ్రీ విజ్ఞప్తి చేశారు.

ఈ విషయంలో పార్లమెంట్ కార్మికులకు ఆహార ధాన్యాలను ఇతర వేతన వస్తువులను వేతనంగా చెల్లించవచ్చునని అయన సూచించారు.

దేశంలో 1.7 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల నిల్వలు పేరుకుపోవటాన్ని ప్రస్తావిస్తూ, ఈ విధంగా నిల్వలు చేస్తే 10శాతం నుండి 20 శాతంవరకు ధాన్యం చెల్పాతింటుం దని చెప్తూ ఆర్థిక వ్యవస్థలోకి ఈ ధాన్యాన్ని విడుదల చేయాలని ఆయనన్నారు.

ఆర్థిక రంగంతలో పోరాం సభ్యులు నుండే పించి ప్రసంగిస్తూ, వ్యక్తిగత హోదాలోనే నాని మాటలు చెప్తున్నానని, ప్రస్తుతం బాధ్యతాయుతమైన పదవిని దేవిని తాను నిర్వహించనందున బాధ్యతా రహితంగా తాను ప్రసంగించవచ్చునని ఆయన తమ వ్యాఖ్యానించారు.

వడ్డీ రేట్లను, రుణ విధానాన్ని క్రమ్తా విస్తూ మన ఆర్థిక వ్యవస్థ పాక్షికంగాప్రభుత్వ పరమయిన వైనందున వడ్డీరేటు యంత్రాంగాన్ని ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధంచేందుకు వినియోగించటంలేదని అన్నారు.

ద్యాంసలతో వేయటం ద్వారా సంపాయించే దానికంటే అదనంగా సంపాయించే అవకాశముంటే తప్ప పరిశ్రమలపై ఎవరు పెట్టుబడిపెట్టరు. లాభాలు అధికంగా వుంచే విలాస వస్తువుల రంగంలోనే పెట్టుబడులు అధికంగా పెట్టడం జరుగుతుందన్నాడు.

విలాస వస్తువుల ఉత్పత్తి కంటే అత్యవసర వస్తువుల ఉత్పత్తి లాభదాయకంగా వుండేలా రుణ విధానాన్ని సవరించాలని కోరారు.

దేశంలో విద్యుత్ వరికాల ఉత్పత్తి పాడులకు ఆర్థర్లనిచ్చేందుకు రూపాయి వనరులు కొరపడినపుడు, దేశంలో విద్యుత్ కొరతను అధిగమించేందుకు, దేశంలో విద్యుత్ ఉత్పత్తి అయ్యేట్లు చూచేందుకు విదేశీ మారక ద్రవ్య నిల్వలను వినియోగించాలని అయన సూచించారు.

ఆహార ధాన్యాలు, విద్యుత్ తదుపరి దేశంలోమూడవకొరతవస్తువైనఉల్లిలభ్యం కావటానికి సంబంధించి పరిస్థితి కొంత మెరుగుపడింది. అయిల్ ఉత్పత్తిలో ఫారిన్ స్వయంసమృద్ధిని సాధించటానికి సంబంధించి నాకు పెద్ద ఆశలు లేవని ఒకప్రశ్నకు సమాధానంగా అయన చెప్పారు.

మనం కొరత వనరులుగా భావిస్తూ వచ్చిన ఆహారధాన్యాలు, విదేశీ మారక ద్రవ్యం, ఆయిల్ మిగులు వనరులుగా మారుతున్నాయి. ఆహారధాన్యాల ఎగుమతులు పెంచటం, విదేశీ మారకద్రవ్యాన్ని పెంచటంపట్ల గాంధీ ప్రభుత్వం దాగా గుర్తించిందని ఆ పత్రిక తెలిపింది.

అవరోధాల తొలగింపునకు ఉపకరించే రాజ్యాంగ సవరణ బిల్లు

పోలెండ్ దినపత్రిక వ్యాఖ్య

వార్సా, నవంబరు 10

44వ రాజ్యాంగ సవరణ బిల్లు భారతదేశంలోని సామాజిక, ఆర్థిక పురోగతి వంథాలో ఎదురవుతున్న అవరోధాలను తొలగించడానికి ఉద్దేశింప బడిందని వార్సాలో అతి పెద్ద సంస్కృతిక్ గల "ఎక్స్‌ప్రెస్ నిక్‌జార్నీ" దిన పత్రిక స్పష్టీకరించింది.

భారతదేశ ఐక్యతను, రాజ్యాంగ యంత్రాంగాన్ని మొత్తంగా భారతదేశ సమాజాన్ని పటిష్టం చేయడానికి కూడా ఆ బిల్లు వుద్దేశింప బడిందని ఆ పత్రిక తెలిపింది.

అత్యవసర పరిస్థితి ప్రకటన అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించిన సంస్కరణల అమలును కూడా ఆ బిల్లు ఉద్దేశించబడిందని 21 అంశాలకార్యక్రమానికి దేశవ్యాపిత ప్రశంసలం లభించిందని పెర్కొంది.

అంజుకే 20 అంశాల కార్యక్రమం అమలును అత్యధికంగా వ్యతిరేకిస్తున్నాయని, ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక, సాంఘిక కార్యక్రమాల అమలును చాలా వేయడానికి, భగ్నం చేయడానికి నిరంతర ప్రయత్నం కొనసాగుతున్నదని తెలిపింది.

20 అంశాల కార్యక్రమం అమలు పూర్తిలో ఆత్యధికాలు పృష్ఠిస్తున్న ప్రతి అంశాలను తొలగించడానికికాక, సంస్కరణ కార్యక్రమాల విస్తరణకు మాత్రమే రాజ్యాంగ సవరణ బిల్లు పుపకరిస్తుందని పోలెండ్ దినపత్రిక స్పష్టీకరించింది.

ప్రజా నాట్యమండలి శిక్షణా శిబిరం వాయిదా

గుంటూరు, నవంబరు 10

ఈ నెల 19 నుంచి ప్రారంభం కావలసిన గుంటూరు జిల్లా ప్రజా నాట్యమండలి శిక్షణా శిబిరం, ప్రాంతీయ పాటక ఉత్సవాలు అనివార్య కారణాలవల్ల వాయిదా పడ్డాయి.

తిరిగి ఎప్పుడు ప్రారంభమయ్యేదీ త్వరలోనే తెలియచేస్తామని అధ్యాపక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ వల్లభనేని ఉమా మహేశ్వరరావు, ఇంగం సీతారామయ్యలు తెలిపారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ల మెమోరాండం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 10

ఆంధ్రప్రదేశ్ సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ సమన్వయ కమిటీ సచివాలయంలో ముఖ్య మంత్రిని, ఆరోగ్యమంత్రిని కలుసుకొని తమ సమస్యలపై మెమోరాండాన్ని సమర్పించింది.

మెమోరాండంలోని అంశాలను పూర్తి భూతితో పరిశీలించగలమని ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖమంత్రి హామీ యిచ్చారు.

భారత మెడికల్ కౌన్సిల్ నిర్ణయాన్ని బట్టిగా రాష్ట్రంలో వైద్యవిద్యకు టీచింగ్ క్యాడర్‌ను నియమించాలన్న ప్రతిపాదనపట్ల మెమోరాండం హర్షం ప్రకటించింది.

వివిధ మెడికల్ కాలేజీల్లో నాన్ క్లినికల్ శాఖలలో పనిచేస్తున్న పందలాది సివిల్ అసిస్టెంట్ సర్జన్ల కోర్కెలు మెమోరాండంలో పేర్కొన బిడ్డాయి.

ఆ మెమోరాండంలో ఇంకా ఇలా వుంది:

అనేక మంది సివిల్ అసిస్టెంట్‌సర్జన్‌లు వైద్య విద్యార్థుల బోధన కార్యక్రమాలలో పాల్గొంటూ ఇప్పటికే బోధన సిబ్బందిగా పనిచేస్తున్నారు. టీచింగ్ సిబ్బందిని పెర్మనెంటుగా భర్తీ చేయడం ఈ కార్యక్రమంలో పాల్గొనే సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నాన్ ప్రైవేట్ ప్రాక్టీస్ అలవెన్స్‌గా బేసిక్ వేతనంలో 50 శాత

చిత్ర స మీక్ష

ఒక దీపం వెలిగింది

దీపాలెన్ని వెలుగుతుంటాయి - చెరిగీ చెరిగక ముందే ఆరిపోతుంటాయి కొన్ని దీపాలు.....

దూరాలాల వీకటి గహ్వరంలోకి ఎవరో చేయుడిసి అలాంటి కొతిచ్చిర ఓ దీపాన్ని- తంతుగా జరిగే అచాదాంమధ్య" ఏతంచివు గతేమిటన్న" ప్రశ్నకు సమాధానం. సెంటి మెంట్ల ముడి గుండాల్లోకి ఎమోషనల్-హాయిగా అందమైన అలలుగా సాగిన ఫై చిత్రాన్ని ప్రసాద్ మూవీస్ "ఒక దీపం వెలిగింది."

లక్ష్మి పదాదేళ్ళ వయసుపిల్ల. అమ్మా నాన్న లేరు. మేనమామే అన్నీ-అయ్యకూడా అ అమ్మాయే అంతా-తిని, తిరిగే బాధపనిన వాడాకటు సినిమాల్లో జయమాలినిలాంటి ఓ నర్తకి వంపు సొంపుల-హంగుసొంగుల డాన్సుచూసి, కళ్ళకు తై పెక్కి వచ్చి మన్లాడా వయసుపిల్ల మీద-తెవ్వకుండా- తన్ని తరిమేశాయి. మామ-పెళ్ళి చేయాలనుకున్నాడు. మంచి మనుషున్న ఓ కుర్రాడితో పెళ్ళి చేశాడు. అశికట్టడం పూర్తయిందంటే- రైల్వే గోడౌన్‌లో దొంగలు - పరిగెత్తాడు - ప్రమాదంలో పడ్డాడు. అగ్నికి ఆహుతయ్యారు. లక్ష్మి వదుటబొట్టు చెరిగింది. మామయ్య మళ్ళ చెరిపి.

ఆ ప్రమాదం గురించి పరిశీలించి నష్ట పరిహారం ఇవ్వవచ్చిన అధికారి లక్ష్మిని

ధర్మేంద్ర "మా"

"మా"

వ్యంఘపుల్లై అడవుల్లో చిరతపులులు, ఎలుగుబంట్లు, సింహాలు మున్నగు వన్య మృగాలతో ధర్మేంద్ర ఆ జంతువులను పట్టు కొని సర్కస్‌లకు అమ్ముకునే యువకుడుగా, ఓంప్రకాష్ సర్కస్ యజమానిగా, హేమ మాలిని- అమెరికా రిటర్నెడ్, ఓంప్రకాష్ కుమార్తెగా నిరూపాయి ఆ యువ జంటి (ధర్మేంద్ర) తల్లిగా కాంచీ చిన్నప్పుడేపర్ తయ్యుమద్దకలర్‌లో విర్మించిన గొప్ప చిత్రం పిల్లలా చావా చూసి కనోపంత చ్యగ్రి. ఎం. పి. ఆదుమగం చక్రపాణి, లక్ష్మీకాంత్ వ్యారేలాల్. సంగీత సమ్మేళనం శ్రీ సత్యా ఫిలింస్ ద్వారా అంధ్ర పీకెక్‌తో డిసెంబర్ మొదటి వారంలో విడుదల.



దీప, రంగనాథ్
"అమెరికా అమ్మాయి"

చిత్ర స మీక్ష

ఫణి రా

వృద్ధి పిక్చర్స్ ట్యాగ్ క్రింద నిర్మాత ఎన్. ఎన్. వీవీ ఈ చిత్రానికి నిర్మించిన 'యాక్షన్' ఎగ్జిథనమైన చిత్రం ఫణిరా.

ఓ స్కూలు టీచర్ (సత్యేంద్రకప్ప) స్మగ్లర్లకై పోలీసులకు రిపోర్టు చేయడంతో వాళ్ళు అతని ఇంటికే నిప్పు పెడతారు. అతడే కనిపోతాడు. తల్లికూడా మరణిస్తుంది.

ఇద్దరు పిలగాండ్లు - అజయ్ - విజయ్ పెద్ద వాళ్ళవుతారు. విజయ్‌స్మగ్లర్ (మనుషుల) ద్దుగా పెరుగుతాడు. అజయ్ (శోకపుర్) స్మగ్లర్లను, ధ్రోహాక్కెట్లీర్లను దోచు కొని ఆ డబ్బుతో కొంత కమిషన్ తీసు కొని తిరిగి పోలీసులకు పంపు తుంటాడు. ఇతన్నిసేలం(అయినా ఇరాని) ప్రేమిస్తుంది. ఇతనికో అసిస్టెంట్ (అసాధి) ఉంటా వున్నాడు. ఇంతలో ఇతని సహాయంకోరి గీత (షబ్నా ఆజ్మీ) వస్తుంది ప్రేమిస్తాడు. సీలం ఈమె పోలీస్ కమిషనర్ (ఇఫ్తికర్ కూతురని గ్రహించి పోండి, మెళ్ళిపో తుంది.

స్మగ్లర్ వమన్‌లాల్ విజయ్‌అజయ్‌ని(డాసీ) పురికొల్పుతాడు. అన్నఅని తెలియక అజయ్ ఒక ఖండకట్టి శకపుర్‌కు సముద్రంలో పడేస్తాడు. అన్న అని తెలిసి అజయ్ విజయ్ నెలా విడిపిస్తాడు. చివరకు స్మగ్లర్ వమన్ లాల్ గాంగ్ నెలా నిర్మూలించేది పతాక సన్నివేశం వివరిస్తుంది.

ఫణిరా శ్రీపతి ఇందిరాగాంధీ యిచ్చిన జి.డి.ఆర్.లో జరిగిన పర్యటన సంచోపానికి తావు లేనంతా యీ వార్తవాన్ని యజుప చేస్తున్నది.

మహాసభ అన్ని విధాల జయప్రదం కావాలని అభిస్తున్నాను.

యూరప్‌లో ఫాసిస్టు వ్యతిరేక దుర్గంగా జి. డి. ఆర్.

భారత్, జి.డి.ఆర్. మైత్రీ సంఘం 5 వ మహాసభకు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బారువా సందేశం

న్యూఢిల్లీ, నవంబరు10

భారత - జి. డి. ఆర్. మైత్రీ సంఘ ము వ మహాసభకు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దేవకాంత బారువా యీ క్రింది సందేశం పంపారు.

కటక్‌లో డిసెంబరు 3 నుండి 5 వరకు భారత - జి. డి. ఆర్. మైత్రీ సంఘ ము వ మహాసభ జరుగుతుందని తెలిసి చాలా సంతో షించాను. జి. డి. ఆర్. ప్రభుత్వంలాంటి ప్రభుత్వమూ, ప్రజల మధ్యనూ సహస్ర మైత్రీ సహకారాన్ని, సహకారాన్ని ఇంకా పెంపొం దించేదుకు గత సంవత్సరాల్లో యీ సంస్థ ఎంతో ప్రయోజనకరమయిన కృషి ని చేసింది.

జర్మనీ ఫాసిస్టు శక్తులు ప్రపంచాన్ని రుద్దిన యుద్ధ జ్వాలలనుండి ఉద్భవించిన జి.డి.ఆర్. యూరప్‌లో మి క్కి లి ఖ మైన ఫాసిస్టు వ్యతిరేక కోట మాదిరిగా నేడు నిలచింది.

ప్రపంచంలోని అన్ని దేశాలలో శాంతి, సహకార విధానాలు కుదుటిన భరోసు జి. డి.ఆర్.తో ఖలమైన సన్నిహిత సంబం ధాలున్నాయి.

ప్రపంచ శ్రేయస్సు ఇందిరాగాంధీ యిచ్చిన జి.డి.ఆర్.లో జరిగిన పర్యటన సంచోపానికి తావు లేనంతా యీ వార్తవాన్ని యజుప చేస్తున్నది.

మహాసభ అన్ని విధాల జయప్రదం కావాలని అభిస్తున్నాను.

జాతీయ ఆస్పత్రుల పదస్సు

హైదరాబాదులో

హైదరాబాదు, నవంబరు 9

నవంబరు 12 నుండి వారంగు రోజుల పాటు ఇక్కడ జరిగే జాతీయ ఆస్పత్రుల సమస్యలు కేంద్ర ఆరోగ్య కుటుంబ నియంత్రణ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. కె. ఇసాక్ ప్రారంభిస్తారు.

భారత కేటలిక్ ఆస్పత్రుల అసోసియేషన్ ఆర్థిక్యాస్ జరిగే ఈ సదస్సులో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 400 మంది ఆరోగ్య నిపుణులు, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొని గురించి భారంగ ఉంటుంది.

దేశంలోని ముఖ్యం వయకలలో బహిర్గత రంగంలో దెబ్బతిన్నదిన ఆస్పత్రులలోని పడకల సంఖ్య 2వ శాతం వుంది. బహిర్గత రంగంలోని ఆస్పత్రులు ఎప్పటిగా గ్రామీణ ప్రాంతాలలో వున్నాయి.

దేశంలో షేపిక్‌లు చెందిన 524 ఆస్పత్రులు, 846 డిస్పెన్సరీలు వున్నాయి. ఇందులో 61 ఆస్పత్రులు, 64 డిస్పెన్సరీలు అంత్రప్రదేశ్‌లో వున్నాయి.

ఈ సదస్సు సందర్భంగా జోర్నాటు చేసిన ఎగ్జిబిషన్‌ను రాత్రి ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు ప్రారంభిస్తారు.

ముంచు ఫలితాల నిచ్చిన గర్భనిరోధక వాక్సిన్

న్యూఢిల్లీ, నవంబరు 10

ఇక్కడి అఖిలభారత వైద్యశాస్త్ర సంస్థ రూపొందించిన కొత్తగర్భనిరోధకవాక్సిన్‌ను ప్రదేశాలు మహిళలపై ప్రయోగాత్మకంగా వినియోగించి ప్రోత్సాహకరు ఫలితాలను సాధించాయి.

ఈ వాక్సిన్ ఫీమిష్టమైన దుష్ప్రభావాలు కలుగజేయకుండా గర్భనిరోధనకి ఉపయోగ పడుతుందని తాను, తన సహాధ్యాయులు జరిపిన పరిశోధనలలో విదేశీ పరిశీలనలు పూర్తిగా ఏకీభవించినట్టు ఆ సంస్థలోని జీవరసాయన శాఖ అధినేత డాక్టర్ జి. వి. తల్వార్ చేర్కొన్నారు.

ఫిన్లాండు, స్వీడన్, బ్రెజిల్, చిలీ, కాంటా మామినికో దేశాలలో ఇటీవల ఈ వాక్సిన్‌పై పరిశీలనలు జరిపారు. ఫ్రాన్స్, అమెరికాలు త్వరలోనే దీని వినియోగాన్ని పరిశీలిస్తాయి.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రిక్, అస్సయిడ్ ఇమ్యునాలజీ 10 వ వార్షిక సమా వేశంలో డాక్టర్ తల్వార్ మాట్లాడారు.

ఈ సర్వేలో ఉత్పత్తి చేసిన ఈ వాక్సిన్‌ను అంతర్జాతీయ కమిటీద్వారా ఫై దేశాలలోని కొత్తవ్యక్తులకు ఎంపిక చేశారు.

గత నెలలో, వివిధ దేశాలలో సాధించిన పరిశోధనను అందుబాటులోకిరాను అంత ర్జాతీయ కమిటీ న్యూయార్క్‌లో సమా వేశమైంది.

ఈ వాక్సిన్‌కు సంబంధించిన మొదటి దశ పరీక్షలను దాదాపు ముగిశాయి. రెండవదశ పరిశీలనలు జనవరినాటికి ప్రారంభమౌతాయని డాక్టర్ తల్వార్ వీర్కొన్నారు.

పాక్ స్మగ్లర్ మృతి

అమృత్‌సర్, నవంబరు 10

ఇక్కడికి 1" కిలోమీటర్ల దూరంలోని దుదోయాపట్టి గ్రామంవద్ద సరిహద్దుభద్రతా దళాలు జల్పిన కాల్పుల్లో ఒక పాకిస్తాన్ స్మగ్లర్ మరణించాడు.

పోలీసులు మరణించిన వ్యక్తి నుంచి పోలీసులు పాక్ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు.

సభలు-సమావేశాలు

పశ్చిమపల్లి తాలూకా కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన రాజకీయ పాఠశాల శనిల 12 నుండి 15 వరకు పెదకూరపాడులో జరుగుతుంది. శాఖ కార్యదర్శులు, తాలూకా సమితి సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు సకాలంలో హాజరుకావాలి.

కుటుంబ నియంత్రణ జాతీయస్థాయి కార్యక్రమం

— కరణ్ సింగ్

న్యూఢిల్లీ, నవంబరు 10

కుటుంబనియంత్రణకార్యక్రమం తారీదు అవసరాలకు అనుగుణంగా రూపొందించ బడిన జాతీయస్థాయి కార్యక్రమం కాబట్టి ఈ విషయంలో ప్రతి పౌరుడు సహకరించాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబనియంత్రణ శాఖమంత్రి డాక్టర్ కుణ్‌సింగ్ విజ్ఞప్తి చేశారు.

"స్పాట్‌లైట్" కార్యక్రమంలో అఖిల భారత రేడియోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన స్పష్టంగా కోరారు.

మొత్తంమీద దేశ జనాభా నియంత్రణ కార్యక్రమానికి విస్తృతమోదం లభించిందనే చెప్పవచ్చునని, ఏ మతం కాని దీనిని వ్యతిరేకిస్తున్నదని చెప్పడం సరికాదని ఆయన తెలిపారు.

అయితే మతం పేరుతో ప్రజలను తప్పు దారి పట్టించడానికి కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన అంగీకరించారు.

మత సంబంధమైన నేపథ్యంలో కాని, లేక ఏ ఇతరకారణం చేత కాని దేశంలో ఏ ఒక్క పౌరుడు కూడా కుటుంబనియంత్రణ కార్యక్రమం కలిగించేయుని ఉద్దేశం చూపలేదని మేము స్పష్టంగా తెలిపాం. ఇది జాతీయ అవసరాల ప్రాతిపదికపై రూపొందించబడిన జాతీయ కార్యక్రమం. కాబట్టి ప్రతి పౌరుడు దీనిలో సహకరించడం అత్యవసరం "అని ఆయన నొక్కి చెప్పారు.

ప్రజల దగ్గరకు వెళ్ళి ప్రభుత్వ వైద్యులని వారికి వివరించడం ద్వారా అపోహలను అనుమానాలను తొలగించడం ఉత్తమ మార్గమని శ్రీ కరణ్‌సింగ్ అన్నారు.

దారిద్ర ప్రజలు బాగా విద్యావంతులవారిని ఎంతగా దుష్ప్రచారం కొనసాగుతున్నప్పటికి ప్రజలకు అసలు విషయంగుర్తు వివరిస్తే వారు అవగాహన చేసుకోగలరన్న విశ్వాసం తనకున్నదని ఆయన అన్నారు. పరిమితంచేసి దుటుంబంవల్ల ఎక్కువ ఆదాయం వచ్చిందని ముఖ్యంగా పరిశీలించి, కాబట్టి వారికి ప్రభుత్వ వైద్యులని వివరిస్తే అపోహలు తొలగిపోగలవని ఆయన అన్నారు.

రాష్ట్రాల్యా నంతరం ప్రభుత్వంగా ఈనాడు జాతీయ అభివృద్ధి కార్యక్రమాల్లో కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి కీలక స్థానం ఇవ్వబడిందన్నారు.

యు. పి. వరదల్లో 257 మంది మృతి

లక్నో, నవంబరు 10

ఇటీవలి ఉత్తరప్రదేశ్‌లో సంభవించిన వరదలలో 257 మంది మరణించారు. కోటి 40 లక్షల మంది ప్రజలు వరద బాధితులకి గురయ్యారు.

వరదల్లో 35485 గ్రామాలకు చెందిన 35 లక్షల హెక్టార్లకు పైగా పంట దెబ్బతిన్నదని, 2425 పశువులు చనిపోయాయనిరాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ స్వామిప్రసాద్ సింగ్ కానసభలో తెలిపారు.

వరద బాధితులకు ప్రభుత్వం ఇప్పటికి రు. 3.22 కోట్లు ఖర్చు పెట్టిందన్నారు.

సభలో ప్రసంగిస్తున్న శ్రీ గోపాలకృష్ణ: ఋణ పత్రాల నందిస్తున్న శ్రీ అల్లూరి బాపినీడు.

కపులు భూములు సాగుచేసే పేద రైతులకురుణాల మంజూరు

పంగిడి యూనియన్ బ్యాంకుచే

కొప్పూరు, నవంబరు 10

వ్యవసాయ భూమిలేని కపులు రైతులకు ముఖ్యంగా హరిజనులకు పర్తినియో వుగాను వండించుకవెందుకుగాను పశ్చిమ గోదావరి జిల్లా చెన్నెయగూడెం, యర్నగూడెం గ్రామాలకు చెందిన 98 మందికి గ్రూపుగ్యారంటీపై పంగిడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు రు. 84,000 రుణాలను మంజూరు చేశారు.

జిల్లా రైతు సంఘ కృషివల్ల బ్యాంకు ఈ రుణాలను మంజూరు చేసింది.

ఈనెల 6 వ తేదీన పంగిడిలో కానస సభ్యులు (శ్రీ పాలపెంకటరావు అధ్యక్షతన జరిగిన సభలో కానసమండలిసభ్యులు శ్రీ అల్లూరి బాపినీడు రుణాలను అందజేశారు.

యూనియన్ బ్యాంక్ పంగిడి బ్రాంచి మేనేజరు (శ్రీ కె. వెంకటరత్నం స్వాగతం పలికి పత్రికలను వేదికపైకి ఆహ్వానించారు.

జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీదుగ్గిరాల గోపాలకృష్ణ ఈ స్కీము వివరాలు తెలియ చేస్తారు. పూర్వంనుండి బ్యాంకింగ్ కంపెనీ రైతులకు ఎరువులు అప్పుగా ఇచ్చి పుగాకు వేయించేవారు. గత సంవత్సరం స్వంతభూమిలేనివారికి అప్పులు యిచ్చుటకు నిరాకరించగా, రైతుసంఘం బ్యాంకుల వారితో మాట్లాడితే రిజిస్టర్‌కపులుపత్రాలు లేకుండా అప్పులు యిస్తామని కొన్ని బ్యాంకులు తిరస్కరించినవి. భూకామందులు రిజిస్టర్డుకపులు ఇచ్చుటకు నిరాకరించారు.

యూనియన్ బ్యాంకువారు అప్పుఇచ్చుటకు ముందుకువచ్చి ఎకరము 1 కి రు. 300/- చొప్పున రు. 96 గుంటకి రు. 2,00"/-అప్పులిచ్చారు. ఈ పదాన్ని సకాలంలో తీర్చడమేకాక రు. 2500/- డిపాజిట్లుకూడా వేదలు బ్యాంకులో వేసు కున్నారు. ఈ సంవత్సరం మొత్తం 98 మంది వేదలకు ఎకరం 1 కి రు. 500/-ఆ చొప్పున మొత్తం రు.84,500/-లు కొంట్రాక్ చేసి యివ్వడం జరిగింది. ఈ సన్నకారు రైతులకు ఎరువులు సరఫరాచేసి వారి పుగాకు కొని, దానిలో నుండి వారి అప్పులు వసూలుచేసే బ్యాంకుకు జనరక్షా మన్ బ్యాంకువారికి ఉత్తరం యివ్వమని ఐ. యస్. టి. డి కంపెనీకార్లారా వారు నిరాకరించారు. మద్ది వెంకటరత్నం అండ్ కంపెనీవారు అవిధంగా బ్యాంకుకు ఉత్తరం యివ్వడానికి ముందుకు వచ్చినందువల్ల బ్యాంకు వారుకూడా చొరవతో గతంకంటే హెచ్చు మొత్తం కొంట్రాక్ చేశారు. యూనియన్ బ్యాంకు వారికి, మద్ది వెంకటరత్నం అండ్ కంపెనీ వారికి ఈ సందర్భంలో రైతుసంఘం తరపున శ్రీ గోపాలకృష్ణ అభినందనలు తెలియ చేశారు.

(శ్రీ బాపినీడు మాట్లాడుతూ ఈ స్కీమును చేపట్టిన రైతు సంఘానికి, న్యాయం వారికి అభినందనలు చెప్పారు. 20సూత్రాలపథకం అమలుకు కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలు కలిసి కృషి చెయ్యాలని, ప్రజలు కూడా తమబాధ్యతలు నెరవేర్చాలనిచెప్పారు. రుణాలు తీర్చడంలో కూడా ఆదర్శవంతంగా ఉండి మిగిన్న రుణాలు వేదలకు పబ్బే అవకాశం కలుగుతుందని చెప్పారు. తదుపరి వాతావరణాలు వంచి పెట్టారు. కొప్పూరు ఆర్. డి. ఓ శ్రీ హయగ్రీవమూర్తి మాట్లాడుతూ ఈ స్కీముతో అప్పులు తీసుకుంటున్న వారిలో అప్పుకైన అందరూ సమయానికి అప్పులు తీర్చివేయడం ద్వారా మరిన్ని స్కీములుచేపట్టడానికి దోహదం చెయ్యాలని చెప్పారు.)

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: నీ. రామచారి.
ముద్రణ: విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ-520004. R. No. 1138/5

ఇటలీ - భారత్ సాంస్కృతిక ఒప్పందం

రోమ్, నవంబర్ 9

ఇటలీ - భారత్‌లు విస్తృత ప్రాతిపదికపై సాంస్కృతిక ఒప్పందం చేసుకున్నాయి. సినిమా, సంగీతం, రంగస్థలం, కళా రంగాలలో స్కాలర్ షిప్‌ల మార్పిడి భారత రాయబారి తుక్రి జోసెఫ్ మీన్న సంతకాలు చేశారు.

సంబంధించిన విస్తారాలు ఇది అవకాశం కల్పిస్తుంది. దీనికి సంబంధించిన సంయుక్త కమిషన్ వర్షరలో మాట్లాడు ఒప్పందాన్ని ఇటలీ విదేశాంగ మంత్రి అల్డోమోరో హర్షించారు.

కేడియో

శుక్రవారం నవంబరు 12
శక 1898 కార్తీక 21

హైదరాబాదు-ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.10 భక్తిరంజని: 6.45 సౌలం పనులు, 6.55 వ్యాఖ్యా: 7.30 చిత్రసీమ సంభాషణ రామాయణం, వీరాంజనేయ, శ్రీరామాంజనేయయుద్ధం, మైరావణ: భక్తకబీరి, వాళాభట్టరెడ్డి, రంగుల రాట్నం, సుబ్బుడుబాబు, 8.25 సంక్షేపవార్తలు, 8.30 ప్రేమా రామమూర్తి: గానం 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలకు, 12.05 ప్రాథమిక పాఠశాలలకు: 1.10 చిత్రసీమ పదరంగం, కిదమ్‌బాహన్న, బిజిపంతులు, జమిందారుగారి అమ్మాయి, అవదాని అవ్వగారు, చిన్నవాడికలు, 1.30 తుదీ మంతరి, 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సంగీత శిక్షణ (విజయవాడ నుండి), 5.45 సంగీతసుధ (వి. యస్. రాజా అయ్యంగార్: గానం, 6.35 పుందార మూల సంభవామి యుగేయుగే - నాటకం: రచన: కె. కె. వి. కర్మ, 7.15 గ్రామస్థుల రేడియోగోష్ఠి విన్యాసాలు: కె. వి. యస్. రాపు, 8.00 మీకుకోరిన పాటలు, 8.31 గీత మాలిక, 8.45 లలిత సంగీతం పి. కాంత్. లక్ష్మణాచార్య, 9.30 దక్షిణభారత సంగీత సభ: వి. యస్. అనంతరాపు: వీణ 10.30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

ప్రసారము I

6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసార విశేషాలు, దేశభక్తిగేయం: 6.15 భక్తిరంజని: 6.50 పాలం వసులు, 7.40 సాహిత్యమధుర, 7.45 చిత్రతరంగిణి, 8.25 సంక్షేప వార్తలు, 8.30 కేక్ సుధాకర్ సాహెబ్: క్లారినెట్, 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు, 12.05 చిత్రతరంగిణి, 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సంగీత శిక్షణ (సీనియర్లకు), 5.45 పండిట్ ఎస్. యస్. రత్నజ్యోతిర్: గానం, 6.30 యువవాణి తెలుగు సాహిత్యానికి విశ్వనాథవారిసేవ - ప్రసంగం. హిందీ కార్యక్రమం టి. లలిత:వీణ, 8.40 పల్లెసీమలలో ఆకాశవాణి, 8.15 పాన్నా పొగడ, 8.25 రసహృదయి, 8.30 వాద్య బృందం, 9.15 స్పాట్‌లైట్. 9.30దక్షిణ భారత సంగీతసభ: ఏ. యస్. అనంత రాపు: వీణ, 10.30 ప్రసార సమాప్తి.

మార్కెట్ ధరలు

విజయవాడ, 10.11.76

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ వారు అందజేసిన 9.11.76 నాటి లోపరధరలు (వ్యాపారులకు సంబంధించిన ధరలు, వస్తువులు మినహా)

ధాన్యం

	మహూరి	అమ్మకాలు
విజయవాడ	106.00	30.00

బియ్యం

విజయవాడ	180.00	166.00

అపరాలు

	రంపులు	మిసుములు
విజయవాడ	190.00	242.00
రాజమండ్రి	180.00	240.00
గుంటూరు	186.00	240.00
	చోటలు	తగుగలు
విజయవాడ	148.00	185.00
రాజమండ్రి	155.00	—
గుంటూరు	145.00	180.00

వేరుశనగ

	పప్పు	నూని
విజయవాడ	—	780.00
నంద్యాల	—	—

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	—	—
తాడేపల్లిగూడెం	—	—

ధనియాలు

విజయవాడ	900.00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	—	—
కడప	—	—

ప్రత్తి

	ఫారం	లక్ష్మి
దోని	—	—
పామర్రు	—	—

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	573.00	475.00

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	470.00	410.00

కొబ్బరికాయలు

(1000) కొత్తది పాతది

విజయవాడ	730.00	900.00
పాలకొల్లు	650.00	850.00

బంగారం-వెండి

బంగారం స్టాండర్డ్ 10 గ్రాములు	565.00
వెండి స్పాట్ (కిలో)	1223.00





వేలం ప్రకటన

గ్రామ పంచాయతీ

కూనపరాజుపర్వ

కృష్ణాజిల్లా, తిరువూరు తాలూకా, కూనపరాజుపర్వ గ్రామ పంచాయతీ మేరియాల్ సర్వే నెంబర్లు 205/2 మరియు 423/1 భూమిలోగం తుమ్మచెట్లు ది. 22-11-1976 తేదీ సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు సరుకు పాటలు పంచాయతీ కార్యాలయ భవన ముందు నిర్వహించబడును. పాట వరతులు: డిపాజిట్టు పగ్గెరాలు పంచాయతీ సర్పంచ్ గారి ద్వారా తెలుసుకొనవలెను. డిపాజిట్టు రు. 3000/- (మూడు వేల రూపాయలు) నిర్ణయించబడినది.

భూసాయ వివరాలు :

R.S. No. 205/2 128 తుమ్మచెట్లు
R.S. No. 423/1 118 తుమ్మచెట్లు

(సం.) పూల వెంకయ్య,
సర్పంచ్,
గ్రామపంచాయతీ,
కూనపరాజు పర్వ, 9-11-76

వివాహది శుభ కార్యములకు, పేరులు పార్టీలకు, ఇంటి భోజనములకు ప్రేక్షనమ్యము మీ ఇంటి వాకిటకు

నమ్మకమైన

పాతబియ్యం

పరిశుభ్రముగా బాగుచేయబడినవి

శ్రీవిజయ రైస్ కంపనీ

లారీ - లభించును

గవర్నుపేట, విజయవాడ-2

73704 వ నెంబరుకు ఫోన్ చేసిన వెంటనే హోమ్‌డెలివరీ చేయుట మాత్రమే కాక.



"ఓమనిషి తిరిగిరావా" చిత్రంలో గోకిస రామారావు, వేలుగోపాలరావు, జి. ఎస్. ఆర్. మూర్తి

ప్రకటన

పురపాలకసంఘం కార్యాలయం - మంగళగిరి

Roc. No. 2029/76 Dt. 9-11-76

అప్పు కొరకు దరఖాస్తు

మంగళగిరి మున్సిపాలిటీ యొక్క హెక్కు 2వ బ్లాపు విస్తీర్ణంలోగాను గవర్నమెంటు బారి వద్ద 1 ఆక్ష రూపాయలను అప్పుగా తీసుకొనుటకు కొమిర్‌వారు రిజిస్ట్రేషన్ నెంబరు 171 తేదీ 8-11-76 న తీర్మానించి యున్నారు. సదరు అప్పు తీసుకొనుటకు ఎవరికైన ఏమైనా అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన తేదీనుండి ఒక వారంలోపులోపు వ్రాతపూర్వకముగా మున్సిపల్ కమిషనరుగారికి మరియు గవర్నమెంటు వారికి తెలియపరచవచ్చును. తదుపరి వచ్చు అభ్యంతరములు స్వీకరించబడవు ఇతర విషయములు ఆఫీసులో అడిగి తెలుసుకొనవచ్చును.

(సం) పి. సూర్యనారాయణ
కమిషనరు మరియు ప్రత్యేకాధికారి
మంగళగిరి మున్సిపాలిటీ.

సగేష్
"కోటివిద్యలు కూటికొరకే"

20 సంవత్సరాలు నిండిన

ఆంధ్రప్రదేశ్ అప్రతిహత పురోగమనం

20 వ వార్షికోత్సవాలు - 1976 నవంబరు 1 నుండి 20 వరకు

'అభివృద్ధి కృషిలో పాలుపంచుకుందాం'



రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ జలగం వెంగళరావు

ప్రతి ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో నవచైతన్యాన్ని సృష్టించింది. ఈ బృహత్తరమైన సామాజిక-ఆర్థిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినప్పటినుంచి వివిధ జీవన రంగాల్లో దేశం సాధించిన ప్రభావశీలమైన అభివృద్ధిమార్గాన్ని నిర్ణయించుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి. ఫలాలను అందుకొనడానికి ప్రజలు ఏమాత్రం వెనుకంజ వేయకుండా నిరంతరంగా పరిశ్రమించే శక్తి సామర్థ్యాలు వారికి ఉన్నాయని తేటతెల్లమయింది.

అమలుపరుస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు ఈ కొత్త సామాజిక, ఆర్థికకార్యక్రమం విజయవంతం కావడానికి ప్రభుత్వ యంత్రాంగం సరేసరి ప్రజలలోని అన్ని వర్గాలవారు కూడా చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాలలో పాల్గొని భాగస్వాములై మద్దతు నిస్తూ ఉండడంవల్లనేనని చెప్పకతప్పదు.

ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు పాల్గొనడానికి వీలుగా వివిధ చర్యలు తీసుకోవడం జరిగింది. గత యేడాది నవంబరు 1 వ తేదీనుంచి 19 వతేదీ వరకు రాష్ట్ర వ్యాపకంగా 19 జిల్లా ఉత్సవాలను ప్రభుత్వం జరిపింది. ఈ కార్యక్రమాలపట్ల ప్రజల దృక్పథాన్ని కేంద్రీకరింపజేయడమే ఈ ఉత్సవాల ముఖ్యోద్దేశం. మళ్ళీ 1972 జనవరి 24 వ తేదీని 20 అంశాల ఆర్థిక కార్యక్రమ దినంగా జరిపారు. వీటివల్ల రాష్ట్రం అంతటా ప్రజల్లో అమితోత్సాహాలు పల్లివిరిసి అపారమైన మద్దతు ప్రభుత్వానికి లభించింది.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థమీద ఈ కార్యక్రమ ప్రభావం ఎంతగానో ఉన్నది. మిగతా దేశంలో మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకూడా ఎంతగానో పురోగమించింది.

వర్తక, వ్యాపార రంగాలలో ఆర్థిక నేరాలను అణిచివేయడానికి గట్టిగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంవల్ల నిత్యావసర వస్తువుల ధరలు చెప్పుకోదగినంతగా తగ్గడానికి వీలు ఏర్పడింది. పైగా ఈ వస్తువులు వినియోగదారులకు తేలికగా లభ్యం అవుతున్నాయి కూడా. 1975 ఏప్రిల్ నాటికి వ్యయం ధరకన్నా ఇప్పుడు 31 శాతం లగ్గింది. ఆహారధాన్యాల ఉత్పత్తులు దాగా ఎక్కువయ్యాయి. కోటి టన్నుల ఉత్పత్తిని సాధించాలన్న మన లక్ష్యానికి వీలుగా రాష్ట్రం అన్నిధాలా సర్వసన్నద్ధంగా వున్నది. 1975-76 లో 13.60 లక్షల టన్నుల ఆహార ధాన్యాలనేకరణను రాష్ట్రం సాధించింది. లాగడ ఎన్నడు ఇంత ఎక్కువ మొత్తాన్ని సేకరింపలేదు. తరుగు రాష్ట్రాల అవసరాలను తీర్చడం కోసం 11 లక్షల టన్నుల ధాన్యాన్ని కేంద్రం విశ్వాసపు మన రాష్ట్రం అందించింది.

ఈ కార్యక్రమం అమలు బలహీన వర్గాల పరిగతిలో మూతన అధ్యాయాన్ని వ్యారంభించింది. ఇండ్ల స్థలాల పంజీ కార్యక్రమంలో రాష్ట్రం ఆ లక్ష్యాన్ని అధిగమించింది. 1975 ఏప్రిల్ నెలనుంచి ఇంతవరకు అందు లక్షల కుటుంబాలు దీనివలన లాభం పొందాయి. 1976-77 సంవత్సరంలో ఇండ్లు స్థలాల సేకరణ కార్యక్రమంకోసం నిధుల కేటాయింపు రు. 8.5 కోట్లకు పెంచాము. ఇతర స్థలాలలో ఇప్పు కట్టుకొని నివసిస్తున్న వారికి ఆ స్థలాలపైనే యాజమాన్యం సంక్రమింపజేసే పథకం క్రింద 35,000 కుటుంబాలకు లాభం కలిగింది. గ్రామీణ ఋణాలపై విధించిన మారిటోరియంవల్ల గమ్యీణ ప్రాంతాల పేదలకు సత్వర లాభం కలిగింది. వీరికి పేదరిమార్గాల ద్వారా ఋణాలను అందజేయడానికి కృషి జరిగింది, 1975-76 సంవత్సరంలో సహకార పరిమితి మొత్తం రు. 78 కోట్లు ఉన్నది. 1976-77 మొత్తానికి ఇది మూడు రెట్లు ఎక్కువ. ఈ సంవత్సరం ఆ. 100 కోట్లు సహకార ఋణాలు పంపిణీ పెట్టాలని నిశ్చయించడం ఇండులో ఎక్కువగాగం జరిపినవర్గాల ప్రజలకు అందజేస్తారు. రాష్ట్రప్రభుత్వం స్థాపించిన షెడ్యూల్డు కులాల ఆర్థిక కార్పొరేషన్, వెనుకబడిన కులాల ఆర్థిక కార్పొరేషన్, మహిళల సంక్షేమ కార్పొరేషన్ మొదలైన ఆర్థిక సంస్థలు బలహీనవర్గాల ప్రజలు ఆర్థిక కాళి వృద్ధికి పథకాలను తయారు చేయడంలోను ఆ పథకాలు అమలు చేయడానికి తగిన నిధులను సేకరింపకంలోను ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి.

కేంద్రం ప్రారంభించిన సన్న కారు రైతుల అభివృద్ధి సంస్థ రాష్ట్రంలోని మొత్తం జిల్లాలో 16 జిల్లాలో పని చేస్తున్నది. సన్నకారు, లాభసాటికాని, రైతులకు రు. 17 కోట్లవరకు ఆర్థిక సహాయం చేసి వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడంలో చాలా సహాయపడింది. ఈ ఆర్థిక సహాయం ద్వారాపు రెండున్నర లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి అందజేశారు.

రాష్ట్రంలో విద్యుత్పాదనకు అధిక ప్రాముఖ్యత ఇస్తున్నారు. అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో అదనంగా 13 70 మెగావాట్ల విద్యుత్పత్తి ఉత్పాదన తలపెట్టారు. 1973-74 లో విద్యుత్పత్తి ఉత్పాదనకు వార్షిక ప్రణాళికలో కేటాయింపు రు. 46 కోట్లుమాత్రమే వుండగా 1974-75 లో దీనిని 56 కోట్లకు, 1975-76 లో రు. 76 కోట్లకు పెంచారు. 1976-77 వార్షిక ప్రణాళికలో విద్యుత్పత్తి కోసం కేటాయింపు రు. 111 కోట్లుగా నిశ్చయించారు. ఈ కేటాయింపు 1973-74 మొత్తం వార్షిక ప్రణాళిక కంటే ఎక్కువ.

అయిదవ ప్రణాళిక ప్రారంభంలో విద్యుదీకరణ పొందిన పట్టణాలు, గ్రామాల సంఖ్య 10,495 వుండేది. మొత్తం పట్టణాల, గ్రామాల సంఖ్యలో ఇది 40 శాతం మాత్రమే. 1976 మార్చి నాటికి 27 445 పట్టణాలకు, 11,360 గ్రామాలకు విద్యుదీకరణ లభిస్తున్నది. 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ప్రకటించిన తర్వాత విద్యుదీకరణ కార్యక్రమం అధికం చేసి, 706 గ్రామాలకు విద్యుత్ సరఫరా లభించజేశారు. పచ్చే సంవత్సరంలో మరొక రెండువేల గ్రామాలకు విద్యుదీకరణ లభింపజేస్తారు. హరిజన వాడలకు విద్యుత్ సరఫరాచేసే విషయానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నది. 1,619 హరిజన వాడలకు రు. 6కి లక్షలు ఖర్చుతో విద్యుదీకరణ పథకాలను ప్రభుత్వం అనుమతి ఇచ్చింది వీటిలో మార్చి మాసాంతం వరకు 1 076 హరిజనవాడలకు విద్యుత్ సరఫరా అందజేశారు.

విస్తృతమైన నీటి పారుదలవున్న ఆంధ్ర

శ్రీ జలగం వెంగళరావు

(ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి)

ప్రదేశ్ ఇంకా ఎక్కువ భూములకు నీటి పారుదల సౌకర్యాలు కల్పించే స్థితిలో వున్నది. 1773-74 లో నీటి పారుదలకు వున్న రు. 21.61 కోట్ల కేటాయింపు 1976-77 లో రు. 71.31 కోట్లకు పెంచారు. దీనివలన అదనపు 7 లక్షల హెక్టారుల భూమికి నీటి పారుదల సౌకర్యాలు కల్పించే ప్రణాళికా కాలంలో లభించవలసి వుంది. దీనితో పాటు భూగర్భ జలాల విస్తార పరిశోధనం, వ్యవసాయ ఉత్పత్తికి విద్యుత్ సరఫరా చేయడం వలన ఆంధ్రప్రదేశ్ భారతదేశపు అన్నపూర్ణ కాగలదు.

రాష్ట్ర ప్రభుత్వం చేసిన పనివారికి. విద్యార్థులకు అదనపు సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నది. క్రొత్తగా స్థాపించిన జిల్లా, చేనేత అభివృద్ధి కార్పొరేషన్ ప్రారంభించిన అనేక కార్యక్రమాలవల్ల చేనేత వారికి ఎన్నో లాభాలు కలుగగలవు. వీటికితోడు చేనేత పరిశ్రమ అభివృద్ధికి రు. 185 లక్షల ఖర్చుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కొత్త పథకాల వల్ల మరి మరిపేల చేనేత కుటుంబాలకు లాభం కలుగగలదు.

రాష్ట్రంలోని విద్యార్థులకు అనేక సౌకర్యాలు కలిగించారు. నిత్యావసర వస్తువులు, చేనేతరీ, చౌకధర వస్త్రాలు సరఫరాల్లో రాష్ట్రంలోని 2 236 హాస్టల్స్‌లో వున్న 1,42,346 మంది విద్యార్థులకు లాభం కలుగుతున్నది. వీటిలో 44,493 షెడ్యూల్డు కులాలు. 27,292 షెడ్యూల్డు తెగల విద్యార్థులు చేరి వున్నారు. షెడ్యూల్డు కులాల తెగల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయడానికి పాఠ్యపుస్తకాలు ఉచితంగా సరఫరా చేస్తున్నారు. ఈ పథకానికి రు. 12.87 లక్షలు ఖర్చు చేస్తున్నారు. బీద విద్యార్థులకు లాభించే విధంగా 3,100 పాఠశాలలలోను, 148 కళాశాలలలోను బుక్ బ్యాంకులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అవ్రంటిస్ పథకం క్రింద కేటాయించిన 5,012 సీట్లలో యింతవరకు 4,902 మంది యువకులు వివిధవరిశ్రమలలో శిక్షణ పొందుతున్నారు.

మన భూసంస్కరణలపై ఒక సమీక్ష

భూసంస్కరణల వెనుకనున్న దీర్ఘ చరిత్రను పునర్ ఓమర్శన చేసుకోవడం అవసరం. రాష్ట్రంగంలోని 39 వ హెక్టారు మాగాణీ భూమి, 21/2 హెక్టార్ల నిబంధనల ఇమిడివున్న ఆదేశ సూత్రం ప్రకారం జాతి సంపదను ప్రజలందరికీ లాభం కలిగేటట్లుగాను, ఏ కొద్దిమంది చేతిలోనో సంపద, ఉత్పత్తికాణాలు ఉండి యించారు. తర్వాత దీనిని 1971 ఏప్రిల్ దాకికి నష్టం కలగని రీతిగానూ పంచాలని ఆదేశించడింది. స్వతంత్ర భారతదేశం పూర్వపు రాజకీయ వ్యవస్థనుంచి పాక్షికంగా భూస్వామ్య రూపంగల భూ వ్యవస్థను పొందింది. ఆ వ్యవస్థలో వివిధ ప్రాంతాలలో సామాన్య రైతులపై మధ్య దళారీ పెత్తనం, భూములు యాజమాన్యం ఉంటూ ఉండేవి. గ్రామీణ జనాభాలో అధిక భాగంగా ఉన్న సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీల జీవన పరిస్థితులను మెరుగుపరిచే ఉద్దేశంతో పంచవర్ష ప్రణాళికలలోనూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భూ విధానంలోనూ, ఇతర కార్యక్రమాలలోనూ భూ వ్యవస్థను పూర్తిగా మార్చివేసే విషయాలకి ప్రాముఖ్యత ఇచ్చారు.

భారత రాజ్యాంగం ప్రకారం భూసంస్కరణలు చేయడం, వాటిని అమలుచేయడం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అయివున్నది. పంచవర్ష ప్రణాళికలలో రూపొందించిన భూ విధానం ప్రతిరాష్ట్రం తన స్థానిక పరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుకొనే విధంగా ఏర్పాటు చేశారు. అన్ని రాష్ట్రాలలో భూసంస్కరణలకు చెందిన కొన్నిటిని చేయడం, వాటిని అమలుచేయడం వివిధ దశలలో సాధించారు. "దున్నేవానికే భూమి" అనే సిద్ధాంతం సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన భూసంస్కరణలు చాలావరకు తోడ్పడ్డాయి.

ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్‌లో భూసంస్కరణలలోని చురుకుగా సాగుతున్నది. కేంద్ర భూసంస్కరణల సంఘం చేసిన సూచనల ప్రకారం, దానిపై దేశంలో ప్రకటించబడ్డ ఎవిధ నాడాలను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ శాసన సభ 1972 లో ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణలు గరిష్ట పరిమితి చట్టం చేసింది. మరుసటి సంవత్సరం ఈచట్టానికి రాష్ట్రపతి అమోదం లభించింది. అందుగురించిన మిందని సభ్యులుగల కుటుంబం గలిగిందే ఆస్తిని ప్రమాణమైన ఆస్తిగా పరిగణించారు. అంతకుగుగు సభ్యులుగల కుటుంబానికి మాగాణి భూమి 4.86 హెక్టార్లు (10 ఎకరాలు) గరిష్ట పరిమితిగా నిర్ణయించారు.

అయిదుగురికన్నా ఎక్కువమందిసభ్యులు గలకుటుంబానికి గరిష్టపరిమితిలెందుప్రమాణ అస్తులు మించకుండా ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటు ప్రకారం ఇట్టి కుటుంబం ఒక ప్రమాణ ఆస్తి మరియు అయిదుగురికి మించిన ప్రతిసభ్యునకు పరిమాణ ఆస్తిలో 5వ భాగం మించకుండా వుండేట్లు ఏర్పాటుజరిగింది. మాగాణి, మెట్ట భూములు విభజించుకొనే హక్కును ఆస్తిని వున్న వ్యక్తి ఎంపిక చేసుకోవడానికి వీలు కల్పించారు. ఈ చట్టం ప్రకారం ఏర్పాటుచేసిన ట్రిబ్యునల్ ఈ విషయాలను పరిశీలించి నిర్ణయాలు చేస్తుంది.

భూసంస్కరణల చట్టం త్వరితంగా అమలుచేసేందుకు రాష్ట్రవ్యాప్తమైన వరి పాలన యంత్రాంగాన్ని ఏర్పాటు చేశాడు. ఆంధ్రప్రదేశ్ అంతటా వివిధ ట్రిబ్యునళ్ళు ఏర్పాటు చేశాడు. వీటికి రెవిన్యూ డివిజనల్ అధికారులు, స్పెషల్ తహశీల్దారులు నిర్వాహకులుగా ఉన్నారు. చట్టం అమలును పరిశీలించడానికి, జిల్లా కలెక్టర్లకు సహాయపడటానికి 21 జిల్లాల్లో జిల్లా భూసంస్కరణల అధికారులను నియమించారు. రాష్ట్రస్థాయిలో ఈ పని నిర్వయం మించకుండా ఉంటుంది. సాముమ్మ మొత్తం చెల్లించిన వెంటనే ఆ వ్యక్తులకు భూమి పట్టాలు యిస్తారు.

మిగులు భూములు పొందిన వ్యక్తులు తమ భూములను ప్రభుత్వానికి గానీ, వాణిజ్య బ్యాంకునుగానీ, భూమితనఖాబ్యాంకులో సహా సహకార సంఘాలకు గానీ తాకట్టు రూపంలో తప్ప యితర విధంగా అమ్మకం, బహుమతి రూపంగా, తాకట్టుగా గాని, కౌలు రూపంలోగాని యే యిశర రూపంలో గాని యితరులకు వ్యవహరం చేయరాదు.

భూస్వాములు ప్రభుత్వ వశం చేసిన భూములకు నష్టపరిహారం చట్టంలోని రేట్ల ప్రకారం చెల్లిస్తారు. ప్రభుత్వం ఈ నష్ట పరిహారాన్ని రొక్కం రూపంగానీ, వడ్డీ కలగిన ప్రభుత్వ బాండ్ల రూపంలో గానీ చెల్లించే అధికారం కలిగియున్నది.

భూ సంస్కరణల చరిత్రలో అతి ముఖ్యమైన 1976 వట్టణ భూమిని గరిష్ట పరిమితి చట్టం పట్టణాలలో ఖాళీ స్థలాలపై గరిష్ట పరిమితిని, మిగులుగా వున్న ఖాళీ భూములు ప్రభుత్వ వశం చేసుకోవడం, భవనాల నిర్మాణం, యితరులకు ఇచ్చి లీజీ చేయడం మొదలైన విషయాలపై నిబంధనలు యేర్పాటు చేసింది. ఈ నిబంధనలు ఈ చట్టంలో ప్రకటించిన వట్టణ సముదాయాల ప్రాంతాలకు వర్తిస్తాయి.

ఈ చట్టంలో ప్రకటించిన హైదరాబాద్ వట్టణ సముదాయంలో ఈక్రింది ప్రాంతాలు చేరి వున్నాయి. 1. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతం, 2. కంటోన్మెంట్, 3. ఉస్మానియా విశ్వవిద్యాలయం, 4. లాలాగూడ, 5. బోయిన్‌పల్లి, 6. జెమిస్టాపూర్, 7. మల్కాజ్‌గిరి, 8. అల్వాల్ 9. ఉప్పల్ కాలాసా, 10. బాలానగర్, 11. పటేరుగారి, 12. మూవాబొలారం, 13, కూకట్‌పల్లి, 14 మోహాపేట, 15. హైదరాబాద్ జిల్లు అయిదు కిలోమీటర్ల దూరంలోవున్న 70 పూర్తి గ్రామాలు, 59 ఖగ్రామాలు, హైదరాబాద్ వట్టణ సముదాయక "బి" రకానికి చెందివున్నది. ఈ ప్రాంతంలో ఖాళీ స్థలాల గరిష్ట పరిమితి 1000 చ.మీ.

భారతదేశం వ్యవసాయిక దేశం. దీని సౌభాగ్యం ఇంకా భూమి మీదనే ఆధారపడి యున్నది. ఆ కారణంచేత భూసంస్కరణల అవసరాన్ని నొక్కి చెప్పవలసిన అవసరం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భూసంస్కరణలు దిశగా ఎంతో సాధించారు. అంతా నాదించవలసినేది చాలా ఉన్నది. ఈ దశాబ్దంలో భూసంస్కరణల అమలు యుద్ధంగా సాగుతున్నది. గత కొద్ది సంవత్సరాలలో వ్యవసాయిక, పట్టణ భూములపై గరిష్ట పరిమితిని విధించి అమలు చేయుటి భారత దేశ భూసంస్కరణల చరిత్రలో మంచి మలుపు అని చెప్పవచ్చును.

ప్రభుత్వ ఉద్యోగులకు నిర్బంధ జీవిత భీమా పథకం

జీవితభీమా కార్పొరేషన్‌కు చెందిన ఖమూఖ ప్రవారంలో వున్న నృజనాత్మక మైన ఒక వినాదం యిలా వున్నది: "ఈ రోజు మీరు భీమాచేయించుకోండి.మీకెంతో భద్రత కలుగుతుంది." ఈ వినాదంలో ఎంతో నిజం వుంది. అస్థిరమయిన నేటి ఈ ప్రపంచంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సాంఘిక భద్రత కల్పించడంలో భీమాపథకం ప్రముఖపాత్ర వహిస్తున్నది. మన రాష్ట్రంగంలో కూడా సంక్షేమాభ్యుదయ కార్యక్రమాలలో సాంఘిక భద్రతను గూర్చి తగినంత ప్రాధాన్యత ఇవ్వబడింది. ఈ కారణం దృష్ట్యా ఇన్ని సంవత్సరాలుగా రాష్ట్రప్రభుత్వ భీమా డైరెక్టరేటువారు నిర్వహిస్తున్న కార్యక్రమాలమ పమీక్షించాల్సి వుంటుంది.

ఆంధ్రప్రదేశ్ భీమా డైరెక్టరేట్ పూర్వం హైదరాబాద్ రాష్ట్ర జీవిత భీమా సంస్థగా వ్యవహరించబడింది. దీనికి ప్రభుత్వ ఉద్యోగులకు సేవ చేయడంలో సుదృఢమైన సంప్రదాయం, చరిత్ర వున్నాయి. 1907లో అకాలంలో మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబానికి సహాయపడే నిమిత్తం "కుటుంబ పెన్షన్" నిధి పేరుతో ఈ శాఖ ప్రారంభించబడింది. చనిపోయిన చుందాదాయల కుటుంబాలకు ఎరిమితస్థాయిలో ప్రయోజనం కలిగించే ప్రత్యేకమైన పథకం వరిధి పరిమితంగా వున్న దృష్ట్యా 1913లో దీనిని "సమగ్రమైన భీమానిధిగా"గా పేరును మార్చారు.

పాక్షికమైన వ్యాపార సరళితో ప్రభుత్వం ఈ భీమా డైరెక్టరేటును నిర్వహిస్తున్నది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల నిమిత్తం ప్రత్యేకంగా నిర్బంధ భీమా పథకాన్ని నిర్వహిస్తున్నారు. 55 సంవత్సరాలకు పంపకాలుపొందే వయస్సు) పరిపక్వం చెంది ఈ ఎండోమెంటు ఇన్సూరెన్సు పాలసీని మూల వేతనంపై నాలుగు రూపాయలు కనీస రేటు చొప్పున నెలవారీ నిర్బంధంగా చెల్లించే చందాదారుల దారే చేస్తున్నారు. అయితే ఒక ప్రభుత్వ ఉద్యోగి అకాలమరణం చెందినా ఉద్యోగ వ్యవధి గరిష్ట సేవ్మాళ్ళలో, గరిష్ట స్థాయిలో 22 శాతం చొప్పున నెలవారీ ప్రీమియంలను చెల్లింప వచ్చు.

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు ఇతోధికంగా సౌకర్యాలు కల్పించడానికి, కేంద్రీకరణమ పటిష్టవంతంగా ప్రవేశపెట్టడానికి వీలుగా ఇటీవల హైదరాబాదు, విజయవాడ కులాల ఆర్థిక కార్పొరేషన్, వెనుకబడిన కులాల ఆర్థిక కార్పొరేషన్ మహిళల సంక్షేమ కార్పొరేషన్ మొదలైన ఆర్థిక సంస్థలు బలహీనవర్గాల వ్యక్తుల ఆర్థిక కాళి వృద్ధికి పథకాలను తయారు చేయడంలోను ఆ పథకాలు అమలు చేయడానికి తగిన నిధులను సేకరింపకంలోను ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి.

కేంద్రం ప్రారంభించిన సన్న కారు రైతుల అభివృద్ధి సంస్థ రాష్ట్రంలోని మొత్తం జిల్లాలో 16 జిల్లాలో పని చేస్తున్నది. సన్నకారు, లాభసాటికాని, రైతులకు రు. 17 కోట్లవరకు ఆర్థిక సహాయం చేసి వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడంలో చాలా సహాయపడింది. ఈ ఆర్థిక సహాయం ద్వారాపు రెండున్నర లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి అందజేశారు.

1976 ఏప్రిల్ 1 వ తేదీ నుండి ప్రీమియం పట్టికను సవరించారు. ఈ రేట్లను తగ్గించి ఆకర్షణీయం చేశారు. 1956 లో 100 ప్రీమియం రు. 323.5 లు తేగా 1975 లో రు. 1,00 ప్రీమియం 25 సంవత్సరాలలో రు. 387.8 లు తేలుగుతున్నది.

డైరెక్టరేటు ప్రత్యేక విశేషాలనుగూర్చి దిగువ ఇవ్వడం జరిగింది:

నెలవారీ ప్రీమియంలను చందాదార్లు జీతాలనుంచి అయా కార్యాలయాలలోనే పసూలు చేస్తారు.

చందాదారు అంధ్రప్రదేశ్ ప్రభుత్వ సర్వీసులో కొనసాగుతున్నంత కాలం. వారి ప్రీమియం చెల్లించని పాలసీలు రద్దు కావు. ఎందుకంటే వికాయాలను ఆ తదుపరి పడ్డీకోసహా వసూలు చేస్తారు.

ఈ శాఖ జారీచేసే పాలసీలన్నీ లాభంలో కూడినట్టివి.

స్త్రీ పురుషులకు ప్రీమియం రేట్లు సామూహిక పట్టిక అమలులో వుంది.

ఈ శాఖ జారీచేసిన పాలసీల భీమా మొత్తాలను న్యాయస్థానాలు డిక్రీ ఉత్తర్వుల నుండి, జప్తు నుండి మినహాయించడం జరిగింది.

భీమా శాఖకు చెందిన ప్రీమియంలు లేదా ఋణాలకొయాలు మినహా, ఇతర ప్రభుత్వ, ఏ ఇతర ఒకాయాలను పాలసీ మొత్తం నుండి పసూలు చేయడం జరగదు.

పాలసీదార్లకు వారి పాలసీలలోని ఉన్న సంహరణ విలువలు 90 శాతం మేరకు ఋణాలను మంజూరుచేయడానికి అవకాశాలు వున్నాయి.

ఈ శాఖ జారీచేసిన భీమా పాలసీలను ఆర్థిక సంస్థలు తాకట్టు పెట్టడానికి వీలు లేదు.

1956 నుండి 76 వరకు పరిస్థితి దిగువ విధంగా వుంది:

	నవంబరు 1976	మార్చి 1976
జీవిత భీమా చేయించుకున్నవారి సంఖ్య :	28,676	92,000
నిధి :	1,31,86 457	7,20,00,000
వార్షిక ప్రీమియం :	14,39,000	74.75,000
అమలులో వున్న వ్యాపారం :	3,17.85.000.15	31,43,000

ఈనాడు ఒక లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులవ ఈ శాఖ పరిధి వర్తిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమం. భద్రత చర్యగా 1974 అక్టోబరులో చుటుంబ సంక్షేమ నిధి పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థ ఉద్యోగులు వర్క్స్ చార్జెడ్, కంటింజెన్సీ సిబ్బంది మినహా, ఈ పథకం వర్తిస్తుంది. వరుసగా రెండు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన తాత్కాలిక సిబ్బందికి, ఇతర సర్వీసులకు డిప్యూటీ అయినవారికి ఆంధ్రప్రదేశ్ కేడర్‌లో వుండి అఖిల భారత సర్వీసు అధికారులుగా వున్నవారికి కూడా ఇది వర్తిస్తుంది.

ఈ విధంగా అతి చిన్న స్థాయిలో ప్రారంభింపబడిన ఈ శాఖ క్రమంగా అభివృద్ధి చెందుతూ స్వల్పకాలంలోనే రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికి సేవచేసే విధంగా పెంపొందింది.

ఆంధ్రప్రదేశ్‌లో స్వయం ఉపాధి పథకాలు

అన్ని వర్తమాన దేశాల మాదిరిగానే మనదేశంలోకూడా ఇటీవలి కాలంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా వుండి ప్రమాద స్థాయికి చేరుకున్నది. ఈ సమస్యను పరిష్కరించే దృష్టితో ప్రభుత్వం వివిధ అభివృద్ధి రంగాలలో అనేక చర్యలు తీసుకుంటున్నది. 1971-72లో స్వయం ఉపాధి పథకాల కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు. ఈ పథకం క్రింద విద్యావంతులైన నిరుద్యోగులు చాణిజ్య వ్యాపారంను నిర్వహించడంద్వారా స్వతంత్రమైన పారిశ్రామిక ఉత్పత్తుల కార్యక్రమాలను చేపట్టడాన్ని ప్రోత్సహిస్తున్నారు.

1973-74 లో 5 లక్షల మందికి ఉద్యోగాలను కల్పించే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడంతో దీనివిరిధి మరింత విస్తరించింది. ఈ కార్యక్రమం విద్యావంతులైన నిరుద్యోగులను, వృత్తి వనివారులకు వర్తిస్తుంది. 1974-75 నుండి ఉపాధి పెంపుదల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలోని ముఖ్యాంశాలు. ప్లాంట్ యంత్రాలపై పది లక్షలకు మించని పెట్టుబడిగల లఘు పరిశ్రమ లన్నింటికి వర్తించే విధంగా మార్జిన్ డబ్బు పథకంలో లోగపున్న పరిమితిని ఉత్పత్తికి రెండు లక్షలకు పెంచారు. నిరుద్యోగులు, ఇంజనీర్లు, ఉన్నత విద్యార్హతగల సాంకేతికజ్ఞులకు అధిక ప్రాధాన్యం యిస్తారు. ఆదాయ పన్నులు ఏమీ లేని కుటుంబాలకు విద్యావంతులైన నిరుద్యోగులకు, యితరులకన్నా ఎక్కువ ప్రాధాన్యత యిస్తారు. ఈ పథకంక్రింద చేత వృత్తులు చేపట్టే వారికోసహా సంప్రదాయ నైపుణ్యం గల వ్యక్తులకు వారి వారి వృత్తులను చేపట్టే వారికి బి. టి. ఐ సర్టిఫికెట్లు వున్న వారికి మెట్రిక్యులేట్లకో ఏకరూపంగా గుర్తింపు యివ్వబడుతుంది. వెనుకబడిన వర్గాలకు చెందిన అభ్యర్థులకు, యుద్ధంలో చనిపోయిన వారి వితంతువులకు, మాజీ సైనికులకు, మైనార్టీ వర్గాలవారి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.

అపూర్వమైన పథకం

నిరుద్యోగులైన వ్యక్తులకు అవసరమైన సహాయాలన్నిటిని అందజేస్తున్న కారణంగా స్వయం ఉపాధి పథకాల అమలు అపూర్వమైనదిగా భావించవచ్చును వాణిజ్య వ్యాపారాలు, పరిశ్రమలను ఎన్నుకోవడంలో ఆయాసరు తొడ్పడడం జరుగుతుంది. పరిశ్రమల నిర్వహణ, మార్కెటింగ్ విషయాలలో శిక్షణ ఏర్పాటు చేస్తారు. బ్యాంకులు, రాష్ట్ర ఆర్థిక కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ ఋణ పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఆర్థిక సహాయక కార్పొరేషన్‌ల ద్వారా ఆర్థిక సహాయం పొందడంలో తోడ్పడుతున్నాయి. యంత్ర పరికరాలు పొందడంలో, విద్యుచ్ఛక్తి సరఫరా పొందడంలోను వివిధ శాఖలనుంచి అవసరమైన క్లియరెన్సు, లైసెన్సులు పొందడంలోను తోడ్పడుతున్నారు.

సాంకేతిక సహాయం

సాంకేతిక సహాయం, ముడి సరుకుల సరఫరావంటి శాఖాపరమైన మామూలు సహాయంతోపాటు, సెకండరీ పాఠశాల పరీక్షగాని, దానికి సమానమైన పరీక్షగాని, ఐ. టి. ఐ. కోర్సు విజయవంతంగా ముగించినవారు గాని, గుర్తింపబడిన ప్రయోజనం పొందే వ్యక్తులకు దీనివల ప్రయోజనాను కూడా ఈ పథకం కలిగిస్తున్నది:

మార్జిన్ డబ్బు పథకం క్రింద సాధారణంగా ఒక వ్యక్తికి ఈ శాఖ పథకంలోని మొత్తం పెట్టుబడిలో అదు నుండి పది శాతం వరకు మార్జిన్ డబ్బు ఋణంగా ఇస్తున్నది. ఇందువల్ల ఇంతే మొత్తంలో తన వాటాగా అతను పెట్టుబడి పెట్టిన తర్వాత బ్యాంకులనుండి ఇతర ఆర్థిక సహాయక సంస్థలనుండి 80 నుండి 90 శాతం వరకు ఋణం పొందడానికి వీలుంటుంది. సాధారణంగా సాంకేతిక ఓద్యోగ్యతగల వ్యక్తులు బ్యాంకులనుండి 90 శాతం సహాయం పొందడానికి అర్హులవుతారు. సాంకేతిక విద్యార్హతలేని ఇతరవ్యక్తులు బ్యాంకుల నుండి పథకంలోని 80 శాతంమొత్తం ఋణంగా పొందడానికి అర్హులవుతారు.

ఆంధ్రప్రదేశ్ ఆమ పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా అద్దె కొనుగోలు ప్రాతిపదికపై యంత్రాలను సరఫరా చేస్తున్నది. ఈ విషయంలో పారిశ్రామికవేత్త మొదట్లో యంత్రం ఖర్చులో 10 శాతం చెల్లించాలి మిగిలా మొత్తాన్ని అనేక వాయిదాలలో చెల్లించాల్సి వుంటుంది.

సాంకేతికజ్ఞులకు

సాంకేతికజ్ఞులు, ఇంజనీర్ల బృందం కొత్తపరిశ్రమ ఒకటి సుప్రారంభించాలని కోరుకునే పక్షంలో సాంకేతికజ్ఞుల సహకార సంఘాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇటువంటి ప్రతి సహకార సంఘానికి సంఘం సభ్యులు యిచ్చే వాటా ధనానికి ఇంతింతగా ప్రతి సంఘానికి రు. 50 వేల గరిష్ట పరిమితికి లోబడి ప్రభుత్వం వాటా ధనంగ

నూతన శక ప్రాంగణంలో...

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సుందర దృశ్యం

ఈ శతాబ్దం మధ్య భాగంలో ప్రణాళికా శకం ప్రారంభం కావడంలో ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో నూతన అధ్యాయం మొదలైంది. ఇది అమోఘమైన విజయాలను సాధించింది. మన ఆర్థిక, వ్యవస్థను పటిష్టంచేస్తూ వ్యవసాయం, నీటి పారుదల, విద్యుచ్ఛక్తి సాంఘిక, సంక్షేమం వంటి కీలకరంగాలను ప్రభావితం చేసింది. రాష్ట్రం నూతన అభివృద్ధి శిఖరాలను అందుకొనడంలో చేయూత నిచ్చింది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రణాళికల ప్రభావం ఎక్కువగా ఉండడానికి పెరుగుతున్న ప్రణాళికా పెట్టుబడులే విదర్శనం. మొదటి పంచవర్ష ప్రణాళికలోని రు. 97 కోట్ల పెట్టుబడి నాలుగవ ప్రణాళిక నాటికి రు. 427 కోట్లు పెరిగింది. ప్రణాళిక లన్నింటిలో వ్యవసాయం, నీటి పారుదల, విద్యుచ్ఛక్తి రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వబడింది.

పంచవర్ష ప్రణాళిక ఆరంభించబడినప్పటినుంచి అంటే 1951-52 మొదలుకొని నాలుగవ పంచవర్ష ప్రణాళిక మూడో సంవత్సరం పరకు అంటే 1971-72 వరకు ప్రభావంగా నీటి పారుదల, విద్యుచ్ఛక్తి రంగాలకు చెప్పవత్తన కేటాయింపులు చేసి వ్యవసాయాభివృద్ధి ద్వారా సాంఘిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం ద్వారా రాష్ట్రి సర్వతోముఖాభివృద్ధికి కృషి జరిగింది.

ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రణాళికా కృషి పుష్పం పరిమిత భరితంగా విస్పారించి. 1975-76 వార్షిక ప్రణాళిక కేటాయింపును రు. 154 కోట్లు నుంచి రు. 190 కోట్లకు పెంచారు. ఈ కేటాయింపు 1973-74 వార్షిక కేటాయింపుకు రెట్టింపుకన్నా ఎక్కువే వుంది.

గత రెండేళ్ళుగా ప్రణాళికా కేటాయింపులలో జరిగిన పెరుగుదల బహుశా రాష్ట్రచరిత్రలోనే అపూర్వం. రాష్ట్రం తన స్వంత వనరులలోనే ఈ ఎక్కువ మొత్తాలను సమకూర్చుకోవాలని ఉద్దేశించింది. 1976-77 వార్షిక ప్రణాళిక రు. 300 కోట్లకు పెంచారు.

గత కొన్ని సంవత్సరాలలో ఉత్పాదక శక్తి పెరిగి. రాష్ట్రి ఆదాయ వనరులు మునుపెన్నడూలేని విధంగా అమోఘంగా పెరిగిన ఫలితంగాను, రాష్ట్రి ప్రణాళిక పెట్టుబడుల నిమిత్తం అవసరు వనరుల సేకరణకు రాష్ట్రి ప్రభుత్వం చేసిన తీవ్రమైన కృషి ఫలితంగాను రాష్ట్రి ప్రణాళిక పెంపుదలకు అవకాశం ఏర్పడింది. అంతేగాక రాష్ట్రి యంత్రాంగాన్ని కర్మసిద్ధం చేయడం, వన్నుం సేకరణ మరింత మెరుగుపడడం ఉత్పత్తేతర ఖర్చులో అనుచితమైన పొదుపు పాటించడం, దుబారా ఖర్చులను నివారించడంవంటి చర్యలు కూడా ఇందుకు దోహదం చేశాయి.

ఈవిధంగా మన రాష్ట్రం నూతన శకం ప్రాంగణంలో అడుగు పెట్టింది.

మానవ నిర్మిత మహాసాగరం- మన నాగార్జునసాగర్

ప్రపంచంలోకల్లా పొడవైన రాతి ఆనకట్ట ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా నదిపై నిర్మించబడుచున్న మానవ నిర్మిత మహాసాగరం. ప్రతిష్ఠాత్మకమైన ఈ నాగార్జునసాగర్ డామ్ భారతదేశ చరిత్రలో అపూర్వమైనది. నవభారత నిర్మాత జవహర్‌లాల్ నెహ్రూ 1955 డిసెంబరులో ఈ ప్రాజెక్టును శంకుస్థాపన చేస్తూ ఈ నాగార్జునసాగర్‌ను శంకుస్థాపన చేసే కార్యక్రమాన్ని వహిత ఉత్సవంగా భావిస్తున్నాను. ఇది భారతదేశంలో మానవతా ప్రగతి దేవాలయం. భారతదేశ మంతటా వెలుస్తున్న ఆధునిక దేవాలయాలకు ఇది ప్రతీక" అన్నారు. ఆ మహా నాయకుని ఆశీర్వాదం వర్తమాన ఆంధ్రప్రదేశ్ ప్రగతి చరిత్రను పునికించేసింది.

నాగార్జునసాగర్ సమృద్ధి కలానికి నాంది. నాలుగవ ప్రణాళిక అఖరునాటికి అవ ధారీ ప్రాజెక్టులు, నల్లగొండ్లి మధ్యతరహా నీటి పారుదల ప్రాజెక్టులపై రు. 99.08 కోట్లు ఖర్చు చేశారు. తద్వారా అదనంగా 3 33 లక్షల హెక్టార్లకు నీటి పారుదల సౌకర్యం కల్పించారు. ఐదవ ప్రణాళికలో నాగార్జునసాగర్, పోతంపాడు, గోదావరి బ్యారేజి మినహా మిగతా భారీ, మధ్యతరహా నీటిపారుదల పథకాలకు రు. 112.00 కోట్లు ప్రతిపాదించారు.

ప్రపంచ బ్యాంకు సహాయం లభించే పోచంపాడు ప్రాజెక్టు మరొక భారీ నీటిపారుదల ప్రాజెక్టుగా పేర్కొనవచ్చు. మొదటిళశ పూర్తి అయిన తర్వాత తెలంగాణా ప్రాంతంలో దాదాపు 2 5 లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం లభిస్తుందని ఆశిస్తున్నారు. ఈ ప్రాజెక్టు క్రింద 1975 జూన్ నాటికి 1.45 లక్షల ఎకరాలకు నీటి పారుదల వసులు కల్పించారు.

బృహత్తరమైన వంశధార ప్రాజెక్టు, శ్రీకాకుళంజిల్లాలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి చేపట్టిన బ్రహ్మాండమైన కార్యక్రమం. 1 48 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించడానికి ఇక్కడి బ్యారేజి, ప్రధాన కాలువ నిర్మిస్తున్నారు 1972 మార్చిలో చేపట్టిన ఈ ప్రాజెక్టును మొదటిళశ నిర్మాణం యిప్పుడు ముమ్మరంగా కొనసాగుచున్నది. ఐదవ ప్రణాళికలో ఈ ప్రాజెక్టుకు రు. 1504 లక్షలు కేటాయించారు.

ఇది మనందరి బాధ్యత

ప్రజల ఆరోగ్య సంక్షేమం చూచే బాధ్యత సమాజంలో అందరిందా వుంటుంది వ్యాధులైన పౌష్టికాహారం లోపంవల్లైన నిరంతర పోరాటం అవసరం. ఇన్ని సంవత్సరాలనుండి ముఖ్యంగా మన స్వాతంత్ర్యం లభించిన తర్వాత పరిజారోగ్య రంగంలో అమోఘమైన పరిణామాలను సాధించారు.

స్వాతంత్ర్యం లభించిన తొలి రోజులలో భారతీయుని సగటు ఆయుర్దాయం 27 సంవత్సరాలు. ఈనాడు భారతదేశంలో జన్మించే ప్రతి శిశువుకు సగటున 50 సంవత్సరాల ఆయుఃపరిమాణం పుంటుందని అంచన. ఇదే వైద్య ఆరోగ్య కార్యకర్మాలలో మనం సాధించిన అపూర్వమైన అభివృద్ధికి కొలబద్ది.

గ్రామీణుల కొరకు మనం పరిశంసనీయమైన కృషి చేశాం. అభివృద్ధిచెందిన రాష్ట్రాలలోనూ ఆంధ్రప్రదేశ్‌కూడా మొదటి మూడు పంచవర్ష ప్రణాళికల కాలంలో పటిష్టమైన ఆరోగ్య సేవలకు ప్రాథమిక పర్వరచారు. నాలుగవ ప్రణాళిక అవరు వాటికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పటిష్టం చేయడంద్వారా గ్రామీణ ఆరోగ్య సేవల గట్టి పునాదులు వేశారు.

ప్రణాళిక పుటుంబ నియంత్రణను మరింత సేవ చేయడానికి వీలుగానూ వారికి తగిన సౌకర్యాలు కల్పించడానికి వీలుగానూ బహుళ ప్రణాళికలో పుటుంబ నియంత్రణ, శిశు ఆరోగ్యం, పాఠిక ఆహార కార్యక్రమాలను సమీకరించడానికి ఉద్దేశించారు.

గత రెండు దశాబ్దాలుగా ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పీర్పడిన తర్వాత ఆరోగ్య సేవల వి స్తరణ మరింత ముమ్మరంగా నూతనోత్సాహంతో కొనసాగింది. 1957-58లో 14.185 పడకలతో 693 ప్రభుత్వ వైద్య సంస్థలు వుంటగా అవి 1975-76లో 22.917 పడకలతో 1428 సంస్థలకు పెరిగాయి. ఇదే కాలంలో డాక్టర్ల సంఖ్య 1290 నుండి 3724 కు పెరిగింది. 1957-58 లో రు. 1.24 లు వున్న తలసరి సగటు వైద్య ఆరోగ్య ఖర్చులు రు. 8 61 కి పెరిగింది.

మలేరియా నిర్మూలన కార్యక్రమం, ఆటలమ్మ నిరోధక కార్యక్రమం, జాతీయ బోవ వ్యాధి నిరోధక కార్యక్రమాలను పటిష్టవంతంగా అమలు జరిపారు. లక్ష్యపూర్తిగా యీనాటి రాష్ట్రానికి ఈ భయంకరమైన వ్యాధుల



సంక్షేమ కేంద్రము

నుండి విముక్తి లభించింది.

నేడు పటుంద నియంత్రణకు ఎంతో ప్రాముఖ్యత వుంది. ఈ కార్యక్రమం ప్రారంభించినప్పటినుంచి నేటివరకు మన రాష్ట్రంలో 20 లక్షల కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలను నిర్వహించారు. ఈ విధంగా సంతాన మోక్యులైన దాదాపు 19 శాతం నుండికి భరర్థత కల్పించారు. 1976-77 లో 6 లక్షల శస్త్ర చికిత్సలు నిర్వహించాలని లక్ష్యం.



రైతు రాజులకు జేజేలు!

ఆహార ధాన్యాలను అపారంగా పండించే లంధ్రప్రదేశ్ దక్షిణాది ధాన్యాగారంగా ప్రవర్తిల్లి చెందింది. చెఱకు, పొగాకు, నూనెగింజలు, మిరప వంటి పంటల ఉత్పత్తిలో మనది మిగులు రాష్ట్రం ఇక ధాన్యం ఉత్పత్తిలో మన రాష్ట్రి దేశం అంతటికీ అగ్రదానగా నిలిచింది. అనేక సంవత్సరాలుగా ఆహారోత్పత్తిని అధిక తరం చేయడానికి అంధ్రప్రదేశ్‌లో అపారంగా కృషి జరుగుచున్నది. 20 సూత్రాల కార్యక్రమంలో 50 లక్షల హెక్టార్ల అదనపుపాగు లక్ష్యంగా నిర్ణయించారు. దీనికి

దిగువ మానేరు డాము

మనవంతు చేయడానికి అరకరంగా కృషి జరుగుచున్నది.

1965 లో అధిక దిగుబడినిచ్చే వరివంగడాలను చేపట్టడంద్వారా దేశం అంతటికి మన రాష్ట్రం హార్దదర్శకమయింది. మేలురకం విత్తనాలను విసృతంగా పంపిణీచేయడం చూడడానికి నిరంతర నిర్విరామకృషి జరిగింది. "జయ", "సోనా", "రత్న", "జగన్నాథ్" "ఆర్. పి. 103" వంటి పరి రకాలపేర్లు యింటింటా బహుళ ప్రచారంలోకి వచ్చాయి.

1950-51 లో 40.30 లక్షల టన్నులు ఉన్న ఆహార ధాన్యాల ఉత్పత్తి 1964 65 నాటికి 77.04 లక్షల టన్నులకు, 74-75 సంవత్సరంలో 90.86 లక్షలకు చేరుకుంది. 1976-77 లో కోటి టన్నుల వరకు పుంటుందని అంచన. అప్ విరంగా సేద్యపు భూమి విస్తీర్ణం 1951 నుంచి 1974-75 వరకు రమారమి 12.4 శాతం పెరిగింది.

కార్యదీక్షతతో కర్తవ్య పరాయణతతో ఆహార రంగంలో దిగుబడులను ద్విగుణీకృత, త్రిగుణీకృతం చేస్తున్న రైతురాజులకు జేజేలు! భారతమాత ఏరికి ఎంతో ఋణపడి వుంది.

కొండకోనల్లో కొత్త కొత్త వెలుగులు

"సంఘటిత శక్తివాలా, స్వార్థ చింతన లేని పరిపంచంలోకి స్వేచ్ఛా స్వాతంత్ర్యాల నర్దభాసంలోకి నా దేశాన్ని నడిపించా"మని విశ్వకవి రవీంద్రుడు మాతృభూమిని గూర్చి కలలు గన్నారు. భారతదేశంలో చాలాకాలంగా గృహాల్చి ద్రాళిలు, మనిషికీ మనిషికీమధ్య అడ్డుగోడలు ఏర్పడ్డాయి. ఇందువల్ల స్వాతంత్ర్యం లభించిన తర్వాత వెనుక బడిన వర్గాలకు, గిరిజనులకు "కొత్త వెలుగులు" వ్యాపింపచేసే అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరపడానికి అత్యధిక ప్రాధాన్యం యిచ్చారు.

గత 10 సంవత్సరాల కాలంలో గిరిజనుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి పంచవర్ష ప్రణాళికలు ప్రత్యేకశ్రద్ధ వహించాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపవ పంచవర్ష ప్రణాళికలో రు. 188.77 లక్షలు కేటాయించడం ద్వారా గిరిజన సంక్షేమానికి, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి ప్రారంభించారు. ఉత్పాదన, అరణ్య, సరసంపద, పాడిపంటలలో నాలుగు బహుళార్ధ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడంద్వారా రెండవ ప్రణాళిక కాలంలో గిరిజనాభివృద్ధికి సమీకృత దృక్పథాన్ని అనుసరించారు.

మూడవ ప్రణాళిక కాలంలో గిరిజన సంక్షేమ కార్యక్రమాలు కొత్త పుంతలు తొక్కాయి. ఈ కాలంలో 21 గిరిజన అభివృద్ధి మండలాలను ఏర్పాటు చేశారు. నాలుగవ ప్రణాళిక కాలంలో అభివృద్ధి గమనం కరవేగాన్ని అందుకున్నది. ఈ ప్రణాళికలో రు. 734 03 లక్షలు కేటాయించారు. ఐదవ ప్రణాళిక ఇంకా గమనార్హమైన అభివృద్ధిని సాధించాలని ఉద్దేశిస్తున్నది.

గిరిజనులకు వరవతి సాకర్యాలు కల్పించడంలోనూ, మార్కెటింగ్ సాకర్యాలు కల్పించడంలోను గిరిజన సహకార కార్పొరేషన్ యిన్ని సంవత్సరాలుగా అమోఘమైన, ఫలవంతమైన పాత్ర వహించింది. ఈకార్పొరేషన్ కార్యక్రమాలు 17జిల్లాలకు విస్తరించాయి. 402 గృహోపనర పస్తువులలో, డిపోలద్వారాను, కార్పొరేషన్‌కు అనుబంధంగా వున్న 28 ప్రాథమిక సంఘాలద్వారాను తమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది.

మహాతపస్వి అడుగుజాడల్లో

1951 నాటి మాట, ఆనాటి అగస్త్యుడీలా దక్షిణాదిలో ఒక మహాతపస్వి ప్రయాణం సాగించాడు. తరతరాలుగా అణిగిమణిగి ఉన్న వేద ప్రజలకు సుఖ శాంతులు సమకూర్చడం అయన మహోన్నత లక్ష్యం. నల్గొండజిల్లాలోని పోచంపల్లి అనే ఒక మారుమూల పగ్గామంలో అకలితో అలమటిస్తున్న భూమిలేని నిరుపేద హరిజనులు ఆ మహాయోగికి తమ గాథలు, బాధలు చెప్పుకున్నారు.

భూమిలేని పేదలు అనాదిగా అనుభవిస్తున్న కష్టాల పరిష్కారానికి ఆచార్య వినోబాభావే ఒక మార్గాన్ని అన్వేషించారు. అయన పిలుపు అందుకొన్న ఉదార హృదయుడు. పోచంపల్లి భూస్వామి శ్రీ ఐ. రామచంద్రారెడ్డి చేసిన త్యాగం భారతదేశంలో చరిత్రను సృష్టించింది. ఆయన తన భూమిలో అధిక భాగం పేదలకు వినోబాభావే పంచిపెట్టడానికి దానంగా యిచ్చారు.

దానికో సంప్రదాయసిద్ధమైన మన దానధర్మాలకు అనుగుణంగా భారత చేశంలో భూదానోద్యమం ప్రారంభమయింది. ఆ తరువాత ఆచార్య వెనుకంజ

అనుదినము వృద్ధియగుచున్న విద్యా విధానం

వేయలేదు. భూసంస్కరణం చరిత్రలో అయన మూడవ అధ్యాయాన్ని నెలకొల్పారు. తెలుగుగడ్డమీద ఈ చరిత్ర సృష్టి ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణము.

1966 లో ఆంధ్రప్రదేశ్ ఆవతరించిన అనంతరం భూసంస్కరణల విషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించాడు. కేంద్ర భూసంస్కరణల సంఘం సిపార్సులు. రాష్ట్రీయస్థాయిలో కొనసాగిన చర్చలు అనుసరించి ఆంధ్రప్రదేశ్ లో 1972 సంవత్సరంలో గరిష్ట పరిమితి చట్టం చేశారు. రాష్ట్రవ్యాప్తి అమలు 1973 లో పొందింది. ఈ చట్టం 1975 జనవరి 1 నుంచి రాష్ట్రంలో అమలులోకి వచ్చింది. ఇంతవరకు 3½ లక్షల ఎకరాలపైగా మిగులుభూమి తేలింది. 18 వేల మంది భూస్వాముల పద్దనుండి ఈ భూమి తీసుకొని పేదలపు వంచబారు.

వ్యక్తిగత భూముల గరిష్ఠ పరిమితి చట్టం కూడా యివ్వపు రాష్ట్రంలో అమలు జరుగుచున్నది.

అనేక అసమానతలు తొలగించుచుంటూ మనం సోషలిస్టు సమాజంవైపుగా పయనిస్తున్నాము.

ధైర్య సాహసాలు గల ఉత్సాహవంతులు ముందుకు రండి

ఆంధ్రప్రదేశ్ గత ఇరవై సంవత్సరాలుగా పారిశ్రామికీకరణకు లీవ్రంగా కృషి జరిగిన ఫలితంగా ఈనాడు సత్వర పారిశ్రామిక అభివృద్ధికి అనువైన వాతావరణం ఏర్పడింది.

